నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
ఆదివారం | మార్చి 23, 2025 | www.navatelangana.com

'దేవాదుల' డ్రైరన్ సక్సెస్

● నేడో రేపో ధర్మసాగర్‌కు గోదావరి జలాలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఈనెల 23న సాయంత్రం లేదా 24వ తేదీన ఉదయం కల్లా ధర్మసాగర్ చెరువులోకి నీరు వదులుతామని నీటిపారుదల శాఖ అధికారులు శనివారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. దేవన్నపేట పంపు హౌస్ ఫేజ్-3 డ్రై రన్ పూర్తి అయిన నేపథ్యంలో ధర్మసాగర్ చెరువులోకి నీరు వదలనున్నట్లు తెలిపారు.

ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులందరికీ కనీస వేతనం ఇవ్వాలి

● అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

నవతెలంగాణ-నెక్కొండ



ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులందరిని క్రమబద్దీకరణ చేసి కనీస వేతనం రూ.26 వేలు అందించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు డిమాండ్ చేశారు. ఈనెల 25న చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని భాగంగా జీపి కార్మికులు, వీఆర్ఏలను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా చెన్నకేశవులు మాట్లాడుతూ తక్షణమే రాష్ట్రంలో గతంలో వీఆర్ఏల ను వివిధ శాఖలకు మళ్లించుటలో పెండింగ్‌లో ఉన్న ఐదువేల పైచిలుకు పోస్టులను తక్షణమే భర్తీ చేసి సమస్యల పరిష్కారం చేయాలన్నారు. ముందస్తు అరెస్టులు చాలా బాధాకరమైన విషయమని కార్మికులు, శ్రామికులు ప్రభుత్వాలకు విన్నవించుకునే ఒకే ఒక ధోరణి సమ్మె అని అటువంటి సమ్మెను అణచివేస్తూ ఉద్యమాలను అనిచివేసే ధోరణిని వీడనాడాలన్నారు. వీఆర్ఏల రాష్ట్ర నాయకులు దుండి మధు, సీఐటీయూ మండల అధ్యక్షులు భూక్య నరేష్, రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు నరసయ్యులు అరెస్టయిన వారిలో ఉన్నారు.

ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ ఎగ్జామినేషన్‌లో ఉత్తీర్ణత సాధించిన గిరిజన విద్యార్థి వెంకన్నజాదవ్

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ మండలం గోట్లకొండ గ్రామానికి చెందిన మాలోతువెంకన్న జాదవ్ శాతవాహన యూనివర్సిటీలో 2023లో న్యాయవాద వృత్తి పూర్తి చేశాడు. అనంతరం మాలోతు వెంకన్న జాదవ్ 2024 నవంబర్ నెలలో హైకోర్టు జడ్జితో అడ్వకేట్‌గా ప్రమాణస్వీకారం చేసి ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ ఎగ్జామినేషన్ ఫలితాలలో ఉత్తీర్ణత సాధించాడు. మాలోతు వెంకన్న జాదవ్ గిరిజన కుటుంబంలో జన్మించి కష్టపడి చదివి ఉత్తీర్ణత సాధించడం పట్ల తండా ప్రజలు హర్ష వ్యక్తం చేసారు.

గురుకులంలో.. ఘనంగా వార్షికోత్సవం

నవతెలంగాణ-పర్వతగిరి





మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రిన్సిపల్ పి.అపర్ణ ఆధ్వర్యంలో శనివారం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు తమ సృజనాత్మకతను, ప్రతిభను ప్రదర్శిస్తూ ఈవేడుకను మరింత ఉజ్వలంగా మార్చారు. పర్వతగిరి బీట్స్- స్వయంగా రూపొందించిన సంగీత ప్రదర్శన విద్యార్థులు స్వయంగా రాసిన పాటలను, తమకు అందుబాటులో ఉన్న సాధనాలతో స్వరపరిచిన "పర్వతగిరి బీట్స్" ప్రదర్శన అందరినీని అబ్బురపరిచింది."మిలే సుర్ మేరా తుమ్హారా" ఏకత్వ సందేశంతో నృత్య ప్రదర్శన భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిబింబిస్తూ, భారతదేశ సంప్రదాయ వైవిధ్యాన్ని ప్రదర్శిస్త విద్యార్థులు "మిలే సుర్ మేరా తుమ్హారా" పాటకు విశేషంగా నృత్య ప్రదర్శన ఇచ్చారు. ప్రతీ రాష్ట్రపు ప్రత్యేకతలు, వేషధారణలతో చేసిన ఈనత్యం ప్రేక్షకులను ఆకట్టుకుంది."ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్" ఈ సందర్భంగా హర్యానా రాష్ట్ర జీవన విధానం, భాష, ఆహారపు అలవాట్లు, వేషధారణ, ప్రముఖ ప్రదేశాలు వంటి విశేషాలను హర్యానా థీమ్ బోర్డ్ ద్వారా ప్రదర్శించారు. భారతదేశ పటంలో విద్యార్థుల వినూత్న ఆవిష్కరణ దాదాపు 25 అడుగుల పొడవు ఉన్న భారతదేశ పటాన్ని రూపొందించి, ప్రతి రాష్ట్రాన్ని అందులో వివరించడంతోపాటు, ప్రత్యేకతలను తెలియజేస్తూ విద్యార్థులు అద్భుతమైన విజ్ఞానప్రదర్శన ఇచ్చారు. అనంతరం విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. విద్యార్థులు రూపొందించిన ఉత్తమ ప్రాజెక్టుల ప్రదర్శన అనంతరం పలు పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి జోనల్ ఆఫీసర్ స్వరూప రాణి, పర్వతగిరి మండలం తహసీల్దార్ టి.వెంకటస్వామి, ఎంపీడీవో ఎం.శంకర్ నాయక్, ఎంఈఓ గాయపు లింగారెడ్డి, పేరెంట్ కమిటీ వైస్ చైర్మన్ కుమారస్వామి, పేరెంట్స్ కమిటీ సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కాగా విద్యార్థులు హర్యానా నృత్య ప్రదర్శన, కరాటే శల్య ప్రదర్శన, యోగాసనాలు, పిరమిడ్ శిల్పాలు వంటి వినూత్న కార్యక్రమాలతో ఆహ్వానితులను అలరించారు. ఈసందర్భంగా జోనల్ ఆఫీసర్ స్వరూపారాణి, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కషి చేస్తున్న ప్రిన్సిపల్ అపర్ణ నాయకత్వాన్ని, టీచింగ్ స్టాఫ్ కృషిని ఆమె ప్రశంసించారు. ఈకార్యక్రమంలో విద్యార్థుల ప్రతిభకు, గురుకుల విద్యా ప్రమాణాలకు అద్దం పట్టిందని కొనియాడారు.

మట్టిలో మాణిక్యం డాక్టర్ వినిత

● రసాయన శాస్త్రంలో డాక్టర్ పట్టా సాధించిన యువతి



నవతెలంగాణ-వర్ధన్నపేట

మనిషి జీవితంలో క్రమశిక్షణతో కూడిన పట్టుదల గెలుపుకు సోపానం అవుతుందని నిరూపించారు. విద్యా కుసుమం బడితపురం వినిత. వర్ధన్నపేట మండలంలోని ల్యాబర్తి గ్రామానికి చెందిన బడితపురం పద్మ-ఉపేందర్ దంపతుల కుమార్తె వినిత. చిన్నతనం నుండే చదువుపై మక్కువ పెంచుకుంది. జఫర్‌గడ్ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో 10వ తరగతి వరకు చదివింది. పదిలో అత్యుత్తమ మార్కులు సాధించడంతో హన్మకొండ ఎస్సార్ కాలేజీలో ఇంటర్ చదవడానికి ఫ్రీ సీట్ వచ్చింది. అందులోనూ ప్రతిభ కనబరచడంతో స్వల్ప ఫీజుతో చైతన్య యూనివర్సిటీలో డిగ్రీ చదవడానికి అవకాశం లభించింది. దాంతో చదువులో ఉన్నతంగా రాణించాలనే సంకల్పంతో డిగ్రీ పూర్తి చేసి అందులోనే రసాయన శాస్త్ర విభాగంలో "సింథసిస్ అండ్ బయోలాజికల్ ఎవాల్యూయేషన్ ఆఫ్ సమ్ నావల్ పైరాజోల్‌లో, తాలజైన్ అండ్ క్వినోక్సిలిస్ డెరివేటివ్స్ అండ్ దెయిర్ మాలిక్యూలర్ డాకింగ్ స్టడీస్" అనే అంశంపై ప్రొఫెసర్ బి.శ్రీనివాస్ పర్యవేక్షణలో పరిశోధన చేసింది. తీసుకున్న అంశంపై పరిశోధన విజయవంతంగా పూర్తి చేయడంతో శనివారం హైదరాబాద్‌లోని చైతన్య యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎన్ఐపీఈఆర్ గౌహతి డైరెక్టర్, పీహెచ్‌డీ ఎఫ్ఆర్ఇఎస్ లండన్ డాక్టర్ యూఎస్ఎన్ మూర్తి, టూరిజం, షుగర్, లేబర్, ఎంప్లాయిమెంట్ మాజీమంత్రి ఇ.పెద్దిరెడ్డి చేతుల మీదుగా వినిత పీహెచ్‌డీ డాక్టర్ పట్టా తీసుకున్నారు. దీంతో యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ పురుషోత్తమ్‌రెడ్డి, చీఫ్ అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ డాక్టర్ సాత్వికరెడ్డి, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వినితకు అభినందనలు తెలిపారు.

ఇఫ్తార్ సమీక్ష లో పాల్గొన్న మహమ్మద్ అయూబ్

నవతెలంగాణ-కాశిబుగ్గ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఇఫ్తార్ విందుపై శనివారం అసెంబ్లీ హాల్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన పీసీసీ కార్యదర్శి మహమ్మద్ అయూబ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా అయూబ్ మాట్లాడుతూ ఈనెల 25న హైదరా బాద్‌లోని ఎల్బీ స్టేడియం, అన్ని నియోజకవర్గాలలో జరిగే ఇఫ్తార్ విందుపై చర్చించడానికి శనివారం ఇఫ్తార్ కమిటీ చైర్మన్ బట్టి విక్రమార్క, వైస్ చైర్మన్ షబ్బీర్ అలీల ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం జరిగినట్లు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే ఇఫ్తార్ విందుకు అందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ మైనార్టీ చైర్మన్లు, తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

రబీ ధాన్యం కొనుగోళ్లకు 206 కేంద్రాల ఏర్పాటు

● వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ జిల్లాలో రబీ ధాన్యం కొను గోళ్లకు 206 కేంద్రాలను ఏర్పాటు చేశామని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి 2024-25 ఎండాకాలం ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత అధికారులతో శనివారం సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఖరీఫ్‌లో జిల్లాలో ఎక్కడా లోటు పాట్లు లేకుండా ధాన్యం కొనుగోలు చేశామన్నారు. ప్రస్తుత అంచనా ప్రకారం రబీకి సంబంధించి 2 లక్షల 14 వేల 513 మెట్రిక్ టన్నుల సన్నరకం, 44 వేల 912 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ధాన్యం మొత్తం 2 లక్షల 59 వేల 425 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రైతులకు అనుకూలంగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ఉండాలని, కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్‌లో ఎంట్రీ చేసేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రాథమిక అంచనా ప్రకారం ఏప్రిల్ మొదటి వారం నుంచి వరి కోతలు ప్రారంభమవుతాయని, కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చే షెడ్యూల్ పకడ్బందీగా తయారు చేయాలని సూచించారు. జిల్లా సరిహద్దుల్లో అవసరమైన చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పొరుగు రాష్ట్రాల నుంచి సన్న రకం వడ్లు రాకుండా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, వేయింగ్, తేమ యంత్రాలు ఏర్పాటు చేయాలన్నారు. వేయింగ్, తేమ యంత్రాల పని తీరును చెక్ చేసి సర్టిఫై చేయాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో 3 ఫేస్ విద్యుత్ ఉండాలన్నారు. అవసరమైన గన్ని సంచులు, అకాల వర్షాల నుంచి పంటను కాపాడేందుకు వీలుగా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. కేంద్రాల వద్ద అవసరమైన మేరకు హమాలీలు ఉండేలా చూసుకోవాలన్నారు. ఈసమావేశంలో డీఆర్డీవో కౌసల్య దేవి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కిష్టయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సంధ్యా రాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, జిల్లా సహ కార అధికారి నీరజ తదితరులు పాల్గొన్నారు.

సర్వే నెంబర్ 121 ప్రభుత్వ భూమిని పరిరక్షించాలి



● దళితులకు ఇండ్ల స్థలాల పట్టాలివ్వాలని వినతి

నవతెలంగాణ-నర్సంపేట

సర్వే నెంబర్ 121లోని ప్రభుత్వ భూమిని అధికార పార్టీ నాయకులు ఆక్రమించి చేపడుతున్న నిర్మాణాలను పూర్తి స్థాయిలో అరికట్టాలని రాంనగర్ భూపోరాట కమిటీ నాయకులు మంద ప్రకాష్ కోరారు. ఆర్డీవో పి.ఉమారాణికి భూపోరాట కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ 15 ఏండ్ల క్రితం రాంనగర్‌కు చెందిన ఇండ్ల స్థలాలు లేని దళితులు సర్వే నెంబర్ 121లోని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసి అన్యాక్రాంతాన్ని అడ్డుకోగా అప్పటి అధికారులు 22 మందిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపించారని గుర్తు చేశారు. ఇదే భూమిలో ఇటీవల అధికార పార్టీకి చెందిన వారు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. ఈఆక్రమణలను అడ్డుకోవడానికి దళితులు ట్యాంకు ఎక్కి నిరసనలు చేయగా ఆర్డీవో, తహసిల్దార్, ఏసీపీ వచ్చి పరిరక్షిస్తామని హామీనివ్వగా విరమించామని తెలిపారు. ఈఆక్రమణ కట్టడాలను పూర్తి స్థాయిలో నిలిపివేయాన్ని నమ్మలేని పరిస్థితిలు ఎదురకానుందని ఆందోళన వ్యక్తం చేశారు. భవనం నిర్మించడానికి కావాల్సిన సామాగ్రిని నిల్వ చేశారన్నారు. రాత్రికి రాత్రి, సెలవు రోజుల్లో నిర్మాణం చేపట్టే అవకాశం ఉందన్నారు. నిల్వ చేసిన సామాగ్రిని అక్కడ నుంచి తొలగించాలన్నారు. సర్వే చేపట్టి ప్రభుత్వ స్థలం చుట్టూ హద్దులు నాటాలన్నారు. కాపాడిన భూమిలో పేదలకు ఇండ్ల స్థలాల పట్టాలివ్వాలన్నారు. కిందటేడాది క్రితం అంబేద్కర్ భవన్ నిర్మాణం చేస్తామని చెబితే తాము వెనక్కి తగ్గామని చెప్పారు. ఇటీవల కొంత మంది అక్రమార్కుల చేతిలోకి వెళ్తుంటే తాము ఊరుకునేది లేదని, కాపాడే వరకు ఆందోళనలు చేపడుతామని స్పష్టం చేశారు. ఆర్డీవో ఉమారాణి స్పందిస్తూ ప్రభుత్వ భూమిని కాపాడుతామని, అక్కడ ఉన్న సామాగ్రిని తొలగిస్తామని హామీనిచ్చారు. ఈకార్యక్రమంలో భూపోరాట కమిటీ గౌరవ అధ్యక్షులు గనిపాక సంజీవ, రాంనగర్ కులపెద్దలు మాదాసి సదానందం, మాదిగ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి మంద ప్రభాకర్, వేల్పుగొండ రాజు, బొచ్చు వరమ్మ, గొర్రె శాంతి బాబు, బోడ సంజీవ, కొమ్ముల నవీన్, మంద ప్రసాద్, ఈదుల స్వామి, గనిపాక రవితేజ, పసునూరి యశోద, కంజర్ల మంగమ్మ, గనిపాక ఇందిర, హన్మకొండ రమేష్, గోల్కొండ కమల, ఈదుల స్వామి, గాదె ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.



నీరు ప్రాణకోటికి ప్రాణాధారం

నవతెలంగాణ-నర్సంపేట

నీరు ప్రాణకోటికి ప్రాణాధారమని గురిజాల జెడ్పీఎస్ ప్రధానోపాధ్యాయురాలు పి.అర్పిత అన్నారు. శనివారం గురిజాల జెడ్పీ పాఠశాలలో ప్రపంచ నీటి దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి వసతి కలిగిన ఏకైక గ్రహం భూమి అన్నారు. నీరు లేకుంటే ఈ సృష్టి మనుగడ లేదన్నారు. ప్రతి ఒక్కరు నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా భూమి మీద నీరు తక్కువగా ఉందని సమృద్ధిగా నీటి వనరులు కలిగిన ప్రాంతాలు కొన్నింటిని వివరించారు. అభివృద్ధి చెందుతున్న అందరికి మంచినీరు అందుబాటులోకి రాలేదన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు మంచి నీటి అవశ్యకత అనివార్యమన్నారు. ఆఫ్రికా వంటి దేశాలలో మంచినీటి వసతి దుర్భరంగా ఉందని, మించి నీరు వనరులున్న ఏకకైక దేశం ఆస్ట్రేలియా తన భవిష్యత్ కోసం మంచి నీటిని పొదుపుగా వాడుకుంటూ వాటర్ బ్యాంకు ఏర్పాటు చేసుకొంటూ ముందుకు సాగుతుందని తెలిపారు. భారత దేశంలోనూ భావితరాలకు అవసరమైన నీరు ఉండడానికి ఇప్పటి నుంచే పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు రూపొందించిన పోస్టర్ ఆవిష్కరించి తమ సృజన్మాకతను చాటుకోవడం పట్ల అభినందించారు. ఉపన్యాస పోటీలలో ఎంపికైన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈ.చంద్రశేఖర్, ఎం.ఏసాదత, ఏ.చంద్రకళ, ఏం.నాగమణి, ఎండీ.రాయబోస్, వి.రవికుమార్, బి.రవీందర్, బి.రమేష్, ఏకో క్లబ్ ఇన్‌చార్జ్ ఎ.చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో..

మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రతిభ స్వచ్ఛంధ సేవా సంస్థ, మున్సిపాలిటీ, జిల్లా పారుదల శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం నిర్వహించారు. శానిటరీ ఇన్స్‌పెక్టర్ బి.నాగరాజు మాట్లాడుతూ అడవులు అంతరించి పోతున్నాయని, భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిఒక్కరు నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. లేకపోతే మరో చెన్నై, బెంగుళూరు వంటి నగరాలలో నీటి కొరత ఎంతటి తీవ్రతర సమస్య ఉత్పన్నమైన దుర్భర పరిస్థితి ఎదురైందన్నారు. భవిష్యత్‌లో నీటి కోసం యుద్ధాలు కూడా వచ్చే అవకాశం లేకపోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. నీటిని వృధాగా వాడుకోకుండా ప్రజలు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు గిరిగాని సుదర్శన్, బెజ్జంకి ప్రభాకర్, మున్సిపల్ మేనేజర్ సంపత్ కుమార్, సూపర్‌వైజర్ రాజు, సూర్యతేజ, నర్సింగరావు, వెంకటేశ్వర్లు, నాగెల్లి సారంగం తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు చైన్‌స్నాచర్లు..ఒక దొంగ అరెస్ట్..





● వివరాలు వెల్లడించిన సీపీ సన్‌ప్రీత్‌సింగ్

నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయ ప్రతినిధి:

మూడు వేర్వేరు సంఘటనల్లో గొలుసు దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు చైన్ స్నాచర్లతో పాటు కారులో డబ్బు బ్యాగును చోరీ చేసిన కారు డ్రైవర్‌ను పోలీసుల అరెస్ట్ చేశారు. ఈమూడు సంఘటనల్లో పోలీసులు సుమారు రూ.4లక్షల 90వేల విలువగల, 77.750గ్రాముల బంగారంతో పాటు ఎనిమిది లక్షల పది వేల నగదు, ఒక ఆటో, ఒక ద్విచక్ర వాహనం, రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈఅరెస్టులకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వివరాలను వెల్లడించారు.

● హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో..

ఈ కేసు సంబంధించి పోలీసులు అరెస్టు చేసిన నిందితుడు వరంగల్ కోటకు చెందిన చాపర్తి రాజేష్ (30) ఇస్త్రీ షాపు నిర్వహిస్తూ దీని ద్వారా వచ్చే అదాయం తన జల్సాలకు సరిపోకపోవడం నిందితుడు సులభంగా డబ్బు సంపాదించాలనే అలోచనతో చైన్ స్నాచింగ్ ద్వారా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇందులో భాగంగా ఈ నెల 11వతేదీన హనుమకొండ రెడ్డి కాలనీలో ఒంటరిగా వెళ్ళుతున్న ఓ మహిళ మెడలో వున్న రెండున్నర తూలాల బంగారు గొలుసును ద్విచక్ర వాహనంపై బలవంతంగా లాక్కోని అక్కడి నుండి తప్పించుకొని పోయాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న హన్మకొండ పోలీసులు, సీసీఎస్ పోలీసులతో కలిసి దర్యాప్తు చేసి ప్రస్తుతం పోలీసుల వద్ద వున్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితుడుని పోలీసులు శనివారం ఉదయం పెద్దమ్మగడ్డ ప్రాంతంలో అరెస్టు చేసి విచారించగా నిందితుడు గతంలో ఇదే తరహాలో నాలుగు చోరీలకు పాల్పడ్డాడు. ఇందులో కేయూసీ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు, మట్టెవాడ, ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒకటి చొప్పున చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డాడు. నిందితుడి నుండి సీసీఎస్ పోలీసులు సుమారు రూ.4లక్షల 75వేల విలువ గల బంగారం, రూ.పది వేల నగదు, ఒక ద్విచక్రవాహనం, ఒక సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

● కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో..

ఈ కేసుకు సంబంధించి పోలీసులు అరెస్టు చేసిన నిందితులు తాళ్ళపల్లి సంపత్ కుమార్(39), ఐనవోలు, ప్రస్తుతం గోకుల్‌నగర్‌లో నివాసం, హనుమకొండకు చెందినవాడు కాగా మరో నిందితుడు చుక్క మురళీ(26), నడికుడ గ్రామం హన్మకొండకు చెందినవాడిగా పోలీసులు గుర్తించారు. నిందితుల్లో ఒకడైన సంపత్‌కుమార్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ, వచ్చిన డబ్బులతో బెట్టింగ్ యాప్‌ల ద్వారా బెట్టింగ్ కాసి డబ్బులు నష్టపోయి ఆటో రుణానికి సంబంధించి నెలసరి వాయిదాలు కట్టకపోవడం సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఈ కేసులోని మరో నిందితుడు ఇచ్చిన సలహా మేరకు ఈ ఇద్దరు నిందితులు శుక్రవారం కిరాణ షాపులో బిస్కెట్ ప్యాకెట్ కొనుగోలు చేస్తున్నట్లుగా నటిస్తూ సదరు కిరణాం షాపు యజమానురాలి మెడలోని రోల్డ్‌గోల్డ్ గొలుసును లాక్కోని అక్కడి నుండి ఆటోలో పారిపోయారు. ఈఘటనపై కాజీపేట పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేపట్టి నేరం జరిగిన ఇరువై నాలుగు గంటలోపే నిందితులను శనివారం ఉదయం ఫాతిమా సెంటర్‌లో అరెస్టు చేసి వీరి నుండి రోల్డ్‌గోల్డ్ గొలుసుకుకున్న సూమారు రూ.15వేల రూపాయల విలువ గల 2.750 గ్రాముల బంగారంతో పాటు ఒక ఆటో, ఒక సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

● కేయూసీ పోలీస్ స్టేషన్ పరిధిలో..

పోలీసులు అరెస్టు చేసిన నిందితుడు కార్తీక్ (35), కర్నాటక రాష్ట్రం, ప్రస్తుతం వనస్థలిపురం లో నివాసం వుంటున్నాడు. నిందితుడు గత రెండు సంవత్సరాలుగా హైదరాబాద్‌కు హోటళ్ల వ్యాపారం నిర్వహించే చెందిన స్వాతి కిరణ్ వద్ద కారు డ్రైవర్‌గా పనిచేసేవాడు. నిందితుడు జల్సాలకు అలవాటు పడ్డాడు. సులభంగా సంపాదించాలనుకున్న నిందితడు ఆవకాశం కోసం ఎదురు చూసాడు. ఇంతలో కారు యాజమాని తన వ్యాపార భాగస్వామి గూడమల్ల వినయ్‌కుమార్ కలిసి కారులో ఈ నెల 18వ తేదిన కాజీపేటకు చేరుకోని ఇక్కడే హోటల్ వ్యాపారం లావాదేవీల సంబంధించి రూ.8లక్షల డబ్బు బ్యాగ్‌నును తీసుకున్న బాధితుడు వినయ్‌కుమార్ డబ్బు బ్యాగ్‌ను తాను ప్రయాణిస్తున్న కారులో వెనుక భాగంలో భద్రపరిచాడు. సూమారు రాత్రి 9గంటలకు భీమారంలో ఒక హోటల్‌లో రూం సేదతీరిన వ్యాపారస్తులు నిందితుడైన కారు డ్రైవర్ భోజనానికి వెళ్ళాతున్నట్లు వెళ్ళి కారులో వ్యాపారస్తులు భద్రపర్చిన రూ.ఎనిమిది లక్షల బ్యాగ్‌ను దొంగలించి అక్కడి నుండి పారిపోయినాడు. ఈ సంఘటనపై వ్యాపాస్తులు ఇచ్చిన ఫిర్యాదు అధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన కేయూసీ ఇన్స్‌స్పెక్టర్ రవికుమార్ టెక్నాలజీని వినియోగించుకోని శనివారం ఉదయం హైదరాబాద్ వనస్థలిపురంలో నిందితుడుని అరెస్టు చేసిన అతని వద్ద వున్న రూ.8లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. తపై మూడు సంఘటనల్లో నిందితులను పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచిన క్రైమ్స్ డీసీపీ జనార్ధన్, సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏసీపీలు మధుసూదన్, దేవేందర్ రెడ్డి, నందిరాంనాయక్, తిరమల్ ఇన్స్‌స్పెక్టర్లు బాలాజీ, సతీష్,రవికుమార్, సుధాకర్‌రెడ్డి ఎఏవోసల్మాన్‌పాషాతో పాటు సీసీఎస్, టాస్క్‌ఫోర్స్, హన్మకొండ, మట్వాడా, కాజీపేట పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్సైలు, ఇతర సిబ్బందిని సీపీ అభినందించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పాపాలను నేడు కాంగ్రెస్ మోస్తుంది

● అసెంబ్లీలో మాట్లాడిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ- పర్వతగిరి



గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పాపాలను నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మోస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శనివారం అసెంబ్లీ లో జరిగిన సమావేశం లో మాట్లాడారు. మండల కేంద్రంలో పెద్ద చెరువును రిజర్వాయర్‌గా చేశారు. దానిమీద అవుకతవకలు చేసి నాసిరకంగా పని చేసి రూ.80 కోట్లు బిల్లు తీసుకున్నారు. దీని మీద విజిలెన్స్‌కు ఫిర్యాదు చేశామన్నారు. అది ఇంకా విచారణలో ఉందన్నారు. పర్వతగిరి రిజర్వాయర్ కింద ఆయకట్టు సుమారు 2500 నుంచి 3000 ఎకరాలు వరి పంట సాగులో ఉంది. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో దీని గుర్తించలేకపొగా భూమి అంతా అన్యాక్రాంతం అయ్యిందన్నారు. ఇట్టి సమస్యపై మంత్రి స్పందించి దర్యాప్తు ముమ్మరం చేయించి, రైతులకు తగిన న్యాయం చేసి రిజర్వాయర్ ఆయకట్టును కాపాడాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కోరారు.

సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలి

● సీపీఐ(ఎం) కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి బషీర్

నవతెలంగాణ-కాశిబుగ్గ



గ్రేటర్ వరంగల్ 13వ డివిజన్ పరిధిలోని ఎంహెచ్ నగర్‌లో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని సీపీఐ(ఎం) కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి మహమ్మద్ బషీర్ అహ్మద్ డిమాండ్ చేశారు. శనివారం ఎంహెచ్‌నగర్‌లో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏరియా కార్యదర్శి మహమ్మద్ బషీర్ మాట్లాడుతూ ఎంహెచ్ నగర్ కొత్త కాలనీలోని పలు వీధులలో సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టకపోవడం వల్ల మట్టి రోడ్లపై నడవాలంటే స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సైడ్ డ్రైనేజీలు లేకపోవడం వల్ల మురుగు నీరు రోడ్లపై నిలిచి దుర్వాసన వెదజల్లడంతోపాటు పిల్లలు వృద్ధులు, మహిళలు నడవడానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇట్టి సమస్యపై గతంలో స్థానిక కార్పొరేటర్‌కు, అధికారులకు అనేకసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఎంహెచ్ నగర్ కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులను తీర్చాలన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు దార కుమారస్వామి, గన్నేరుల ప్రభాకర్, సిలువేరు పరంజ్యోతి, కోడిపాక సదానందం, సునీత, దయామని, మహిత, కొమరమ్మ అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

అన్నారం షరీఫ్ తైబజార్ వేలం ఖరారు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని అన్నారం షరీఫ్ తైబజార్ వేలం పాట ఖరారైనట్లు మండల పంచాయతీ అధికారి, గ్రామ ప్రత్యేక అధికారి పాక శ్రీనివాసులు తెలిపారు. గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం నిర్వహించిన తైబజార్ బహిరంగ వేలం పాటలో 5గురు సభ్యులు పాల్గొని వేలం పాట పాడగా అన్నారం షరీఫ్ గ్రామానికి చెందిన షేక్ సమ్రీన్ సాలెహ అత్యధికంగా రూ.37 లక్షల 65 వేలకు పాట పాడి టెండర్ దక్కించుకోవడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ వెంకటస్వామి, స్థానిక పంచాయతీ కార్యదర్శి మోహిన్, బిల్ కలెక్టర్ గుండా యాకయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతల నిర్మాణం తప్పనిసరి: ఎంపీడీవో

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రతీ ఇంటికి ఇంకుడు గుంతల నిర్మాణం తప్పనిసరి అని ఎంపీడీవో శంకర్ నాయక్ సూచించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో శనివారం వర్షపు నీటిని భూమిలో ఇంకడానికి (రూఫ్ టాప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్) ముగ్గు పోశారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ టి. వెంకట స్వామి, ఎంపీవో పాక శ్రీనివాస్, నాయకులు అనిల్ రావు, మండల కార్యాలయం సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చర్లపల్లి పాఠశాలలో ప్రపంచ నీటి దినోత్సవం



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చు సుదర్శన్ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కంచరాజుకుమార్, అంగన్వాడీ టీచర్స్ బీముడి లక్ష్మీ, నందిపాటి సంధ్య విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్ పోస్టు ఎస్సీలకే కేటాయించాలి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ/ సుబేదారి

48వ డివిజన్ దర్గా కాజీపేట్, శాస్త్రినగర్‌లో ఎస్సీ రిజర్వ్‌డ్ సెంటర్ నెంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్ పోస్టును దళితులతోనే భర్తీ చేయాలని కోరుతూ శనివారం అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. గతంలో అంగన్వాడి టీచర్‌గా పనిచేసి సూపర్‌వైజర్‌గా పదోన్నతిపై వెళ్లగా ఎస్సీ రిజర్వ్ టీచర్ పోస్టు గత కొంతకాలంగా ఖాళీగాఉన్నది. ఈ పోస్టును ఎస్సీలకు మాత్రమే కేటాయించాలని శనివారం ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్అండ్‌మానిటరింగ్ కమిటీ సభ్యులు సింగారపు రవిప్రసాద్, దర్గా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కే.ప్రేమ్‌నాథ్ హనుమకొండ అదనపు కలెక్టర్ వెంకటొరెడ్డినీ కలిసి వినతి పత్రం సమర్పించగా సానుకూలంగా స్పందించారు.

బెజుగామ శ్రీధర మూర్తికి డాక్టరేట్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్‌లోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ. సైన్స్ (కిట్స్‌డబ్ల్యు), కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ-నెట్‌వర్క్స్) విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న బెజుగామ శ్రీధరమూర్తికి చెన్నైలోని డీమ్డ్-టు-బి యూనివర్సిటీ, భారత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ద్వారా పిహెచ్‌డి డిగ్రీ ప్రధానం చేసినట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీధర మూర్తి 'ఫీచర్ ఎక్స్‌ట్రాక్షన్ అండ్ సెగ్మెంటేషన్‌తో ఊపిరితిత్తుల క్యాన్సర్ నిర్ధారణకు డీప్ లెర్నింగ్ మోడల్' అనే శీర్షికతో తన పిహెచ్‌డి థీసిస్‌ను సమర్పించారని, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.సెల్వప్రియ సమర్థ పర్యవేక్షణలో తన పరిశోధన ను విజయవంతంగా పూర్తి చేశారాని తెలిపారు. ఈ సందర్భంగా ఫార్మర్ రాజ్య సభ ఎంపి, కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, కోశాధికారి పి. నారాయణరెడ్డి, హుస్నాబాద్ ఎమ్మెల్యే, కిట్స్ వరంగల్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్‌కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక్‌రెడ్డిలు శ్రీధరమూర్తిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్, ప్రొఫెసర్ ఎం.కోమల్‌రెడ్డి, ప్రొఫెసర్ సిఎస్ఇ-నెట్‌వర్క్స్ విభాగం అధిపతి, డాక్టర్ వి.శంకర్, వివిధ విభాగాల డీన్‌లు అండ్ విభాగాధిపతులు కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ డి.ప్రభాకరాచారి, అధ్యాపకులు, సిబ్బంది పిహెచ్‌డిని పొందడం పట్ల బెజుగామ శ్రీధర మూర్తి ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

జలం లేనిదే మానవ మడుగడ లేదు



నవతెలంగాణ-నయీంనగర్

జలం లేనిదే మానవ మనుగడ లేదని రాష్ట్ర అధ్యక్షులు తుపాకుల దశరథం అన్నారు. ప్రజాతంత్ర ఆలోచన వేదిక ఉపాధ్యక్షులు మీసాల రమేష్ అధ్యక్షతన శనివారం వివేక్ నగర్ కాలనీ, గోపాలపురంలో ప్రపంచ జలదినో త్సవం కార్యక్రమానికి దశరథం హాజరై నీటి ఆవశ్యకతను వివరించారు. జలం లేనిదే జీవం లేదని, మానవజాతికి మనుగడలేదు కనుక ప్రతి ఒక్కరు చెట్లను పెంచాలి, ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకోవాన్నారు. వర్షపు నీటిని వృథాగా పోనీయకుండా మైదానాలు గార్డెన్లు ఏర్పాటు చేయాలి, అదేవిధంగా వర్షంనీటిని సంరక్షించే పద్ధతులు అలవర్చుకోవాలి అని అన్నారు. నీటి వనరులను కాపాడితేనే భవిష్యత్ తరాలకు భూగర్భ జలాలు అందించడం సాధ్యమవుతుందన్నారు. ప్రజాతంత్ర ఆలోచన వేదిక ఆధ్వర్యంలో గోపాలపురం ఊర చెరువు పరిరక్షణకు ప్రజాప్రయోజన వ్యాజ్యం2001లో వేయడం జరిగిందని, ఇందుకు సంబంధించి ఎఫ్‌టిఎల్‌జోన్‌లో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులను చట్టరీత్యా శిక్షించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హాల్ అధ్యక్షులు మర్రి ప్రభాకర్, ప్రోగ్రాం కన్వీనర్ అశోక్, తుప్పరి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'ఏకశిల'లో కిండర్‌గార్డెన్ గ్రాడ్యుయేషన్ వేడుకలు



నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా

చిన్నారులు తమ విద్యను అభ్యసించే క్రమంలో ఒక అడుగు ముందుకు వేసే సందర్భంగా శనివారం హనుమకొండ కేయుసి రోడ్, నందుగల ఏకశిల హైస్కూల్లో కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారులు స్నాతకోత్సవంకు సంబంధించిన దుస్తులతో చక్కగా ముస్తాబై రావడం జరిగింది. చిన్నారులు సాంస్కృతిక నృత్యాలతో అలరించారు. అనంతరం ఏకశిల ప్రిన్సిపాల్ బేతి శైలజరెడ్డి చిన్నారుల తల్లిదండ్రుల సమక్షంలో సర్టిఫికెట్స్ జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బేతి కొండల్‌రెడ్డి, ఉపాధ్యాయులు స్వప్న, స్వాతి, కల్పన, సుమలత, మమత, వేణు, కర్ణాకర్ పాల్గొన్నారు.

తైబజార్ పశువుల సంత లీజుకు టెండర్ల ఆహ్వానం

నవతెలంగాణ-పరకాల

2025-26 సంవత్సరానికి గాను పరకాల మున్సిపాలిటీ పరిధిలోని పరిధిలోని తైబజార్, గొర్రెలు మేకల,పశువుల సంత లీజుకు ఇచ్చుటకు సీల్డ్ టెండర్లు,బహిరంగ వేలం ద్వారా ఆహ్వానించడం జరుగుతుందని పరకాల మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు.వేలంలో ఆసక్తి గల అభ్యర్థులు వేరువేరుగా రూ.2 లక్షల డిడి డిపాజిట్లు, 9 చెక్కులు, రూ.5లక్షలు ఇంటి విలువ సర్టిఫికెట్ తో ఈనెల 24న వరకు పరకాల పురపాలక శాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఈ అడిషనల్ కలెక్టర్ హన్మకొండ, పరకాల మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఈనెల 25న టెండర్లు ఓపెన్, వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు.

మహిళలు అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-కమలాపూర్

అక్రమంగా మహిళలను రవాణా చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏపీఎం నారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సాయికృప సమైక్య ఆధ్వర్యంలో వివో, ఓబి, మహిళలకు మహిళల అక్రమ రవాణా పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హ్యూమన్ ట్రఫికింగ్ అంటే మానవులను అక్రమంగా వ్యాపారం చేయడమని అ న్నారు. ఇందులో బలవంతంగా లేదా మోసంతో ప్రజలను వేరొక ప్రదేశానికి తరలించడం, వారిని బానిసలుగా ఉపయోగిస్తారని అన్నారు.లేబర్ ట్రఫికింగ్ వ్యక్తులను అక్రమంగా కార్మికులుగా ఉపయోగిస్తారని ఆర్గాన్ ట్రఫికింగ్ వ్యక్తుల అవయవాలను అక్రమంగా వ్యాపారం చేస్తారని అన్నారు. పాస్‌వర్డ్‌లను బలపరచండి బలమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించాలని వాటిని తరచుగా మార్చాలని కోరారు. ఫైర్‌వాల్‌ను ఉపయోగించడం ద్వారా ఫైర్‌వాల్ అనేది ఒక భద్రతా సాధనం, ఇది అనధికారిక యాక్సెస్‌ను నిరోధిం చడానికి కంప్యూటర్ నెట్‌వర్క్ మధ్య కమ్యూనికేషన్‌ను పర్యవేక్షిస్తుందని అన్నారు.

కూసుమ్ ఏ పథకంపై రైతుల అవగాహన సదస్సు

నవతెలంగాణ-నక్కలగుట్ట

ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ, తెలంగాణ పున్నరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ సంయుక్తంగా శనివారం ఎన్పీడీసీఎల్ పరిధిలోని 16 సర్కిళ్ల సూపెరింటెండింగ్ ఇంజనీర్ల కార్యాలయంలో కుసుమ్ ఏ పథకం క్రింద దరఖాస్తు చేసుకున్న రైతులకు అవగహన సదస్సు లు నిర్వహించారు. ఈ అవగహన సదస్సులో సంబంధిత జిల్లా రెడ్ కో అధికారులు, అదనపు కలెక్టర్లు, బ్యాంకు మేనేజర్లు , సూపెరింటెండింగ్ ఇంజనీర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా శనివారం హన్మకొండ , విద్యుత్ భవన్ కార్పొరేట్ కార్యాలయం నుండి సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా 16 సర్కిళ్ల , సెస్ పరిధి రైతులతో మాట్లాడుతూ వారికి వచ్చిన సందేహాలను నివృత్తి చేసారు. ఈ కార్యక్రమంలో సిఈలు కె.వెంకటరమణ, రాజు చౌహాన్, జీఎం మల్లికార్జున్, టిజి రెడ్కో డిజీఎం వెంకటరమణ, డిఈలు ఎస్.అమర్‌నాథ్, సంపత్‌రెడ్డి, ఏఈ శ్రీపాల్ పాల్గొన్నారు .

ఉద్యమకారుల హక్కుల సాధనకు ఓరుగల్లుకు బస్సు యాత్ర



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఉద్యమకారుల న్యాయమైన హక్కుల సాధనకు ఈ నెల 24 న ఓరుగల్లుకు బస్సుయాత్ర కరీంనగర్ నుండి హనుమకొండ నగరంలోని అమరవీరుల స్తూపం వద్దకు రానుంది.ఈ నెల 24 న నిర్వహించనున్న బస్సు యాత్రలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ అధ్యక్షులు చీమ శ్రీనివాస్ నిర్వహిస్తున్న బస్సు యాత్రలో ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. శనివారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నందగిరి రజనీకాంత్ మాట్లాడుతూ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి 250 గజాల స్థలం అమరులైన కుటుంబాలకు పెన్షన్ అదేవిదంగా హెల్త్ కార్డులు అందచేయాలి డిమాండ్ చేసారు..ఈ సమావేశంలో అనుముల రమేష్, వోడపల్లి శ్యాంకష్ణ, జమ్మాల నాగరాజు, ఓడపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేయాలి

- **హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**



నవతెలంగాణ-సుబేదారి

అంగన్వాడీ కేంద్రాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని అంగన్వాడీ కేంద్రాల భవనాల్లో తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, మరమ్మతు పనులపురోగతిపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇప్పటి వరకూ చేపట్టిన అభివృద్ధి, ఇతర వసతుల కల్పనకు సంబంధించిన పనుల పురోగతి, పనులను పూర్తి చేసేందుకు తీసుకుంటున్న చర్యల గురించి సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ఇప్పటి వరకూ జరిగిన అభివద్ధి పనులపై డాక్యుమెంట్ చేయాలని ముగ్గురు సీడీపీవోలను కలెక్టర్ ఆదేశించారు. పురోగతి లో ఉన్న పనులను వేగవంతం చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆలస్యం చేయకుండా పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో మరమ్మతులు, కనీస సౌకర్యాల కల్పనకు ప్రతిపాదనలు అందజేస్తే నిధులు మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశం లో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ఇతర శాఖల అధికారులు, సీడీ పీవోలు, తదితరులు పాల్గొన్నారు.

జంక్షన్ సుందరీకరణ పూర్తి చేయండి

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో కుడా ఆధ్వర్యంలో చేపట్టిన ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులను ఏప్రిల్ 14వ తేదీ నాటికి పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో కుడా వైస్ ఛైర్మన్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవో రాథోడ్ రమేష్ లతో కలిసి ఎల్కతుర్తిజంక్షన్ సుందరీకరణ, అభివృద్ధి పనుల పురోగతిపై కుడా, రెవెన్యూ, ఆర్టీసీ, విద్యుత్, తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ, అభివృద్ధి పనుల పురోగతిని సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ, ఇతర అభివద్ధి పనులను త్వరితగతిన పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జంక్షన్ చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేయడం, పచ్చదనం కోసంలాన్, మొక్కలు నాటడం, హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయ డం, డ్రైనేజ్ నిర్మాణం, తదితర పనులు నాణ్యతగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో కుడా పీవో అజిత్‌రెడ్డి, ఈఈ భీమ్‌రావు, తహసీల్దార్ జగత్‌సింగ్, ఎంపీడీవో విజయ్ కుమార్, ఆర్టీసీ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేటి ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జయప్రదం చేయండి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఆదివారం రోజు ఉదయం 10 గంటలకు కాళోజీ కళాక్షేత్రం హనుమకొండలో జరిగే ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి సంఘం నాయకులు ఓరుగంటి సాంబయ్య కోరారు. శనివారం కాజీపేటలో సమ్మేళనానికి సంబం ధించిన ఆహ్వాన పత్రాన్ని ఎస్ఎఫ్ఐ మాజీ నాయకు లకు అందించి సమ్మేళనాని కి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఓరుగంటి సాంబయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్యం, ప్రజాస్వా మ్యం, సోషలిజం, లక్ష్యాలు గా ఏర్పడి నటువంటి ఎస్ఎఫ్ఐ విద్యార్థుల సమస్యలపై అనేక క్రియాశీలపోరాటాలు నిర్వహించి అతిపెద్ద విద్యార్థి సంఘం గా గుర్తింపు పొందిందని, కుల మతవివక్షత లేని సమాజం కోసం, శాస్త్రీయ విద్యా విధానానికై నిరంతరం పోరాడుతూ విద్యార్థిలోకానికి అండగా ఉంటుందని, అలాంటి ఉద్యమ సంఘం నుండి ఉద్భవించినటువంటి ఎస్ఎఫ్ఐ మా జీ ఉద్యమకారులు వివిధ రంగాలలో అనేక స్థాయిల్లో ఉద్యోగులుగా, రాజకీయ నాయకులుగా, డాక్టర్స్‌గా, వ్యాపారులుగా,సమాజ సేవకులుగా వివిధ రంగాల్లో స్థిరపడినా వారిని1970 నుండి 2025 వరకు ఎస్ఎఫ్ఐలో పోరాటాలు నిర్వహించిన వారందరినీ ఒక వేదిక మీదికి సమీకరించి వారి అనుభవాలను నేటితరం ఎస్ఎఫ్ఐ ఉద్యమకారులతో పంచుకొనుటకు సమ్మేళనం ఉపయోగపడుతుందన్నారు.

ఈ సమ్మేళనానికి ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, సుద్దాల అశోక్‌తేజ, రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్, వీరయ్య ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థులందరూ ఈ సమ్మేళనానికి హాజరై జయప్రదం చేయలని కోరారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న, బి.ఇందిరా, దాసరిఅనిత, మంద శ్రీను, మైదం శ్రీనుకు ఆహ్వాన పత్రాన్ని అందించారు.

యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు : కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి అన్నారు, యూనివర్సిటీ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కామర్స్ కాలేజీ సెమినార్ హాల్ లో క్యాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య. టి.మనోహర్ అధ్యక్షతన జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ నిర్వహించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశ భవిష్యత్తును నిర్మించేందుకు యువత అతి ముఖ్యమైన పాత్ర పోషించాలనీ, వికసిత భారత్ లక్ష్యాన్ని సాకారం చేసేందుకు యువత ముందుకు రావాలన్నారు. 150మంది విద్యార్థులు ఈ యూత్ పార్లమెంట్ పోటీల్లో పాల్గొనడం ఆనంద దాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు క్యాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్, ఆచార్య ఈసం నారాయణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.మమత, ఎన్‌వైకే డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, డీటీఓ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాధిక తిప్పాని వాలంటీర్‌లు పాల్గొన్నారు.

రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- **వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి**



నవతెలంగాణ-పరకాల

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అన్నారు.శనివారం పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం మార్కెట్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పాలకవర్గం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో జరిగిన బడ్జెట్ కేటాయింపుల్లో భాగంగా వ్యవసాయ రంగానికి అత్యధికంగా 24,439 కోట్ల రూపాయలను రైతు భరోసాకు 18000 కోట్లను, పశుసంవర్ధక శాఖకు 1674 కోట్లను కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి,భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారి చిత్ర పటాలకి పాలాభిషేకం చేశారు.

ఈ సమావేశంలో ఏఎంసీ వైస్‌చైర్మన్ మారేపల్లి రవీందర్, డైరెక్టర్స్ బొమ్మ కంటి రుద్రమదేవి, నల్లెల్ల కుమారస్వామి, పెండెల కుమారస్వామి, దాసరి బిక్షపతి, బుడిమే రాజయ్య,శానం కుమారస్వామి, వైద్యుల వెంకటరాజు రెడ్డి, భోగం కమల, ఎండి రంజాన్, స్వామి రావు, పరకాల, నడికూడ శాయంపేట మండలాలకు చెందిన తదతరులు రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

- **ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్**



నవతెలంగాణ-నయీంనగర్ / నక్కలగుట్ట

భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా హనుమకొండ జిల్లా బాలసముద్రం కాళోజీ కళాక్షేత్రంలో ఆదివారం నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పూర్వ మాజీ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ , జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బండి పర్వతాలు పిలుపునిచ్చారు. 1970 నుంచి2025 వరకు ఎస్ఎఫ్ఐ లో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యం కోసం చదువుతూ పోరాడు, చదువుకై పోరాడని ఆనాటి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేసిన విద్యార్థి ఉద్యమ నాయకులు దాదాపు వెయ్యి మంది ఈ సమ్మేళనానికి హాజరు కాబోతున్నారు. ఎస్ఎఫ్ఐ ఉద్యమం ప్రారంభమై 55 ఏళ్లసందర్భంగా కాళోజి కళాక్షేత్రంలో 55 జెండాల నగరం ప్రధాన కూడలి తోరణాలతో రంగ రంగ వైభవంగా ముస్తాబ్ చేశారు. ఆనాటి ఉద్యమ స్మృతులను నాయకులు స్మరించుకుంటూ ఈ సమ్మేళనానికి మాజీ ఎస్ఎఫ్ఐ నా యకులు మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె.నాగేశ్వర్, సినీ గేయ రచయిత సుద్దాల అ శోక్‌తేజ, ప్రజా వాగ్గేయ కళాకారుడు ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న మాజీ రాష్ట్ర అధ్యక్షు లు ఎస్.వీరయ్య ముఖ్య అతిథులుగా హాజరు కాబోతున్నారని తెలిపారు. ఉదయం 10:30 గంటలకు ఎస్ఎఫ్ఐ జెండా ఆవిష్కరణతో కార్యక్రమం ప్రారంభం అవుతుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పూర్వ విద్యార్థి నాయకులకు పిలుపునిచ్చారు.



పది పరీక్షలను పరిశీలించిన డీఈవో



నవతెలంగాణ-దామెర

దామెర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను రెండవరోజు హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు పరీక్షలు రాస్తున్న గదులను తిరిగి పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకొని సంతృప్తిని వ్యక్తం చేశారు.

శాయంపేటలో...

శాయంపేట : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, మహాత్మ జ్యోతి బా పూలే బాలుర గురుకుల పాఠశాలలో శనివారం పరీక్ష కేంద్రాలను డిఈఓ వాసంతి పరిశీలించారు. ఈ సందర్భంగ పరీక్ష రాస్తున్న విద్యార్థులను ఎమైన ఇబ్బందులు ఉన్నాయ అని అడిగి తెలసుకున్నారు. ఎలాంటి మాస్ కాంపింగ్ పాల్పకుండ విద్యార్థులు పరీక్ష రాయాలని విద్యార్థులకు సూచించారు.

రైతులు సహజ ఆవాసాలను సంరక్షించుకోవాలి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

రైతులు సహజ ఆవాసాల ను సంరక్షించుకోవాలి అని బిసిఐ మాస్టర్ ఫీల్డ్ ఫెసిలిటేటర్ వంగ రఘు అన్నారు. శనివారం పెంచికలపేటలో డబ్ల్యూడబ్ల్యూ ఎఫ్ ఉత్తమ పత్తి యాజమాన్య పథకం, నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మం డలం పెంచికలపేట గ్రామంలో ప్రపంచ జల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిసిఐ మాస్టర్ ఫీల్డ్ ఫెసిలిటేటర్ వంగ రఘు మాట్లాడుతూ ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా రైతులు నీటి లభ్యత ఆధారంగా వేసే పంటలను ఎంచుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో బీసీ క్షేత్ర సహాయకులు రావుల లత, అక్కినపల్లి మౌనిక, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

కాకతీ యూనివర్శిటీ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా మెట్టు రవి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ గుర్తింపు ఎన్నికల్లో ఏకగ్రీవంగా మెట్టు రవి ఎన్నికయ్యారు మెట్టు రవి ప్రస్తుతం తెలంగాణ యూనివర్సిటీస్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు మెట్టు రవి ఎన్నికయ్యారు. కాకతీయ యూనివర్సిటీలో ఉద్యోగులు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల నిరంతరం ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్నారు. భవిష్యత్తులో టెక్నికల్ అసోసియేషన్ ఉద్యోగుల సమస్యల మీద పోరాడతూ వారి సమస్యల పరిష్కారం కోసం కషి చేస్తానని తెలిపారు. మెట్టు రవి ఎన్నికకవడం సంతోషకరమని భవిష్యత్తులో ఆయన మరిన్ని పదవులను బాధ్యతలు నిర్వర్తించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ తెలిపారు.

12 మలబార్ కొత్త షోరూమ్‌లు ప్రారంభం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

MALABAR
GOLD & DIAMONDS
CELEBRATE THE BEAUTY OF LIFE

ప్రపంచంలోనే ప్రముఖ ఆభ రణాల వ్యాపార సంస్థ మలబార్ గోల్డ్‌డైమండ్స్, భారతదేశంలో త న ఉనికిని మరింత బలోపేతం చేసేందుకు 2025 మార్చి నెలలో 12 కొత్త షోరూమ్లను ప్రారంభించనుంది. ఈ తాజా విస్తరణతో, 13 దేశాలలో 391 షోరూమ్లతో మలబార్ గ్లోబల్ నెట్వర్క్ మరింత విస్తరించనుందని వరంగల్ డైరెక్టర్ అజీష్‌అహ్మద్ తెలిపారు. బ్రాండ్ ప్రచారం వినియోగదారుల నమ్మకంబ్రాండ్ అంబాసిడర్ జూనియర్ ఎన్టీఆర్‌తో కలిసి వినియోగదారుల అవగాహన ప్రచారాన్ని మలబార్ ప్రారంభించింది.

క్షయవ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి



నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ

ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా కాజీపేట్ లోని డీజిల్ లోకోషెడ్‌లో క్షయ వ్యాధి అవగాహన సదస్సు నిర్వహించారు. లోకోషెడ్‌లో పని చేస్తున్న దాదాపు 400 మంది సిబ్బంది ఈ సదస్సుకు హాజరు కాగా టిబి నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు సదస్సులో పాల్గొని మాట్లాడుతూ టిబి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే వైద్య అధికారి డాక్టర్ ధీరజ్‌కుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి వివిధ అంశాలపై అవగాహన కలిగించారు.ఈసదస్సులో డీజిల్‌లోకో షెడ్ సీనియర్ డిఎంఈ ఎన్ వి.వెంకటకుమార్, డాక్టర్ ధీరజ్ కుమార్, సోమిడి వైద్య అధికారి డాక్టర్ అనిత, జిల్లా మాస్‌మీడియా అధికారి వి.అశోక్‌రెడ్డి, జిల్లా క్షయవ్యాధి సమన్వయ అధికారి సుష్మ, టీబి కో-ఆర్డినేటర్ పి.కిరణ్‌కుమార్, డీసీపీ ఎండి. నగేష్ , సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ టీ.విజయ్ టీబి హెచ్‌విలు సునీత, అంజమ్మ, సిఓ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సంకీర్ణ ప్రభుత్వాల ద్వారానే సుస్థిర పాలన

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సమాజ సమిష్టి ప్రయోజనాలే ధ్యేయంగా, ప్రజలకు సుస్థిరమైన పాలన అందించడంలో సంకీర్ణ ప్రభుత్వాలు కీలకమని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.ప్రతాపరెడ్డి అన్నారుశనివారం కాకతీయయూనివర్సిటీ సెనెట్ హాల్ లో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "భారత సమాజంలో సంకీర్ణ ప్రభుత్వాలు మరియు ప్రజాస్వామ్యం "అనే అంశంపై రెండు రోజుల పాటు జరిగిన జాతీయ సెమినార్ ముగింపు కార్యక్రమం రాజనీతి శాస్త్ర విభాగాధిపతి సంకినేని వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.ప్రతాపరెడ్డి మాట్లాడుతూ నేటిరాజకీయాలను శాస్త్రీయ దక్పథంతో నిరంతరం అధ్యయ నం చేయాల్సిన బాధ్యత రాజనీతిశాస్త్ర విభాగం పోషించాలని కోరారు. సం కీర్ణ రాజకీయాలు, ప్రభుత్వాలు బహుళ వర్గాల ప్రజల ఐక్యతకు ప్రతీకయే కాకుండా ప్రజలకు జవాబుదారీగా వ్యవహరిస్తాయని తెలిపారు. ఓయూ సోషల్ సైన్స్ మాజీ డీన్, రిటైర్డ్ ప్రొఫెసర్ కే.శ్రీనివాసులు జాతీయ సెమినార్ ముగింపు కీలక ఉపన్యాసం చేస్తూ ఏక పార్టీ ప్రభుత్వంలో పాలన అధికారం కేంద్రీకరించబడుతుందన్నారు. ఈ ముగింపు కార్యక్రమంలో ప్రత్యేక అతిధి కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం, కే.యు.యు.జీ.సి కోఆర్డినేటర్ ప్రొఫెసర్ పి. మల్లికార్జున రెడ్డి, మద్రాస్ యూనివర్సిటీ ప్రొఫెసర్ సి. లక్ష్మణ్ లు పాల్గొని ప్రసంగించారు. ఉదయం జరిగినసెషన్‌లో వివిధ యూనివర్సిటీల ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పరిశోధన పత్రాల ను సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ గడ్డం కృష్ణయ్య కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ జి. వీరన్న నాయక్, డాక్టర్ హరి ప్రసాద్, అధ్యాపకులు డాక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని రామకృష్ణాపూర్(టి) గ్రామంలో శనివారం ప్రాథమిక పాఠశాల ఆవరణలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలకు సుకన్య సమృద్ధి యోజన బేటీ బచావో బేటీ పడావో మిషన్ వాత్సల్య చైల్డ్ హెల్ప్ లైన్ బాల్యవివాహాలు చైల్డ్ హెల్ప్ లైన్ సఖి సెంటర్ వారు బాల్య వివాహాలు, పిల్లల సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. చట్టాలు స్త్రీల హక్కులు పిల్లల రక్షణ చట్టం లైంగిక నేరాల పట్ల బాల్యవివాహాల పట్ల ఎవరికైనా న్యాయ సలహాలు కావాలనుకుంటే సమాచారం పిల్లల సమస్యల కొరకు 1098 వృద్ధుల సమస్యలకు 14567 మహిళల సమస్యల కొరకు 181ప్రతి సమస్యలపై టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి సమస్యలు వివరించగలరని చెప్పారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజన చైల్డ్ హెల్ప్ లైన్ అధికారి కళావతి సఖి, గాయత్రి మిషన్‌శక్తి కోఆర్డినేటర్, అనూష మమత, అంగన్వాడి టీచర్స్ మహిళలు బాలికలు పాల్గొన్నారు.



వచ్చే నెల 4న ఐటిడిఏ ఆధ్వర్యంలో జాబ్ మేళా

ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిని చిత్రా మిశ్రా

నవతెలంగాణ-ములుగు

సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, ఏటూరునాగారం ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఏప్రిల్ 4నఉదయం. 10గంటలకు గిరిజన భవన్ హనుమకొండలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్టు ప్రాజెక్టు అధికారిని చిత్రా మిశ్రా శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్హత 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ,పిజి, ఐటిఐ, డిప్లొమా, బి ఫార్మసి, ఎం. పార్మసి, డి ఫార్మసి, ఏఎన్ఎం, జిఎన్ఎం, యంబిఏ,యంసిఏ, బిటెక్ చదివి ఉండాలని తెలిపారు. ఆసక్తి గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులు తమ బయోడేటా, విద్యార్హత జిరాక్స్ ప్రతులతో హాజరు కావాలని సూచించారు.





అసంఘటిత కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి

సిఐటియు నాయకులు రవికుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

అసంఘటిత కార్మికుల సంక్షేమంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెట్టాలని సిఐటియు నాయకులు రవికుమార్ తెలిపారు. గురువారం అసంఘటితరంగా కార్మికులు చేపట్టిన చలో అసెంబ్లీ భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల సిఐటియు నాయకుల అరెస్టును నిరసనగా శనివారం భూపాలపల్లి పట్టణంలోని సుందరయ్య నగర్ రోడ్డు పై సిఐటియు నాయకులు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు రవికుమార్ మాట్లాడుతూ.. 73షెడ్యూల్డ్ పరిశ్రమల్లో పని చేస్తున్న అసంఘగటితరంగా కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించి, ఇన్సూరెన్స్,బోనస్, చట్టబద్ధమైన సెలవులు వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో చనిపోయిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా రూ.50లక్షలు అందించడంతో పాటు కార్మికులకు అంతక్రియలకు ఆర్థికసాయం చేయాలన్నారు. అక్రమ అరెస్టులు నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని, ప్రభుత్వాలు సమస్యలు పరిష్కరించాలి తప్ప అరెస్టులు చేయడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో మహేందర్, రాజశేఖర్, నరసయ్య, పోశయ్య, గట్టు శంకర్, నరసక్క పాల్గొన్నారు.



కార్మిక సమస్యలపై ఏఐటీయూసీ నిత్య పోరాటం

ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

గత గుర్తింపు సంఘంగా ఉన్న టీబీజీకేఎస్ కేవలం పైరవీలకు మాత్రమే పరిమితమయ్యారని, కార్మిక సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ అన్నారు. శనివారం భూపాలపల్లి ఏరియాలో కేటీకే-1 ఇంక్లైన్‌లో ఫిట్ కార్యదర్శి ఎ. సదయ్య ఆధ్వర్యంలో కేటీకే-1 ఇంక్లైన్‌లో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటియూసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్ట్రక్చర్ మీటింగ్‌లో జరిగిన అంశాలను కార్మికులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేండ్లుగా గుర్తింపు సంఘంగా టీబీజీకేఎస్ కార్మిక సమస్యలపై ఒక స్ట్రక్చర్ మీటింగ్ కూడా నిర్వహించలేదని ఆరోపించారు. కేవలం రాజకీయాలతో వారి పైరవీలకు మాత్రమే పరిమితం అయ్యారని విమర్శించారు. ఇటీవల జరిగిన సింగరేణి సి అండ్ ఎండి ఆధ్వర్యంలో స్ట్రక్చర్ కమిటీ మీటింగ్‌లో పెర్క్స్‌పై ఇన్కమ్ టాక్స్, మారుపేరులకు సంబంధించిన విషయాలను స్ట్రక్చర్ మీటింగ్లో చర్చించడం జరిగిందన్నారు. స్ట్రక్చర్ మీటింగులో జరిగిన సమస్యలపై సీ అండ్ ఎండి సానుకూలంగా స్పందించారని త్వరలోనే అనేక సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జి.శ్రీనివాస్,గురుజపెల్లి సుధాకర్ రెడ్డి, ఎండి ఆసిఫ్ పాష, ఆర్గనైజింగ్ సెక్రటరిలు బి కొమరయ్య, ఐలయ్య, రాజయ్య,వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ సంతోష్, నరేష్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ఎండి హైమద్ ఖాన్, షిఫ్ట్ ఇన్చార్జులు, మైన్స్ కమిటీ సభ్యులు, సేఫ్టీ కమిటీ సభ్యులు, గుడి కమిటీ చైర్మన్ నరసయ్య,క్యాంటీన్ కమిటీ, నాయకులు పాల్గొన్నారు.



పీఏపీఎస్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-మల్హర్‌రావు (కాటారం)

కాటారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గారెపల్లి కార్యాలయంలో సంఘం అధ్యక్షులు తోటపల్లి ప్రశాంత్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ మాట్లాడుతూ ఇప్పటి వరకు సంఘం లాభాల బాటలో, అభివృద్ధిలో నడుస్తుందని, మునుముందు కూడా సంఘం అభివృద్ధి కొరకు అందరూ కృషి చేయాలని కోరారు. రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా ఈ సంవత్సరం ధాన్యం డబ్బులు వారి వారి ఖాతాల్లో వేయడం జరిగిందని తెలిపారు. కొంతమంది రైతులకు సన్నధాన్యానికి బోనస్ డబ్బులు పడలేదని, ఆ విషయంలో ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్‌బాబుతో, జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మతో మాట్లాడానని, వారం రోజుల్లో బోనస్ రైతుల అకౌంట్లలో జమ అవుతుందని తెలిపారు. 2025-2026 ఖరీఫ్ సంవత్సరానికి ధాన్యం కొనుగోలు విషయంలో సంఘం డైరెక్టర్ లకు కూడా భాధ్యతలు ఇస్తున్నట్లు తెలిపారు. డైరెక్టర్ లు కూడా సంఘం ద్వారా నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొని సంఘం అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, డైరెక్టర్లు ఐలి రాజబాబు, చీమల సత్యం, జక్కుల అజయ్ కుమార్, మారుపాక రాజేశ్వరి, బాసాని హిమాకర్, వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, బండి రమేష్, దంద్రు రాజయ్య, సహకార సంఘం సిఈఓ ఎడ్ల సతీష్ పాల్గొన్నారు.

ఈ నెల 24న ఉద్యమకారుల చైతన్యయాత్ర

నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఈనెల 24న 7.00 గంటలకు నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్ర ను విజయవంతం చేయడానికి మండలంలోని ఉద్యమకారులందరూ తరలిరావాలని టఫ్ మండల అధ్యక్షులు సట్ల సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి కలికోట దేవేందర్, జిల్లా అధికార ప్రతినిధి ఎండీ అక్రమోద్దీన్ శనివారం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి, రాష్ట్ర కమిటీతో పాటు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎదంఢ్ల గట్టయ్య హాజరుకానున్నారని తెలిపారు.

పుష్కరాల ఏర్పాట్ల ప్రతిపాదనలు త్వరితగతిన సమర్పించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

సరస్వతి పుష్కరాలకు చేపట్టనున్న తాత్కాలిక ఏర్పాట్లకు సంబంధించిన అంచనా ప్రతిపాదనలు త్వరితగతిన సమర్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, విద్యుత్, దేవాదాయ, పర్యాటక ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు. గతంలో శాశ్వత పనులకు అంచనాలు అందచేసారని, కానీ కొన్ని తాత్కాలిక పనులు చేపట్టాల్సి ఉన్నందున ప్రతిపాదనలు అందచేయాలని తెలిపారు. పుష్కరాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సమర్ధవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పుష్కరాల్లో చేసిన ఏర్పాట్లు సమాచారం భక్తులకు ఉపయోగపడేలా మొబైల్ యాప్ తయారు చేయు అంశాలను పరిశీలించారు. మొబైల్ యాప్‌లో సమగ్ర సమాచారం ఉండాలని సూచించారు. టెంట్ సిటీ ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రధాన కూడళ్లలో తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారు సూచించారు. స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సారించేందుకు జోన్లుగా వారిగా విభజించి, ప్రత్యేక పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలని డిపిఓకు సూచించారు. ప్రవేశమార్గాలు, రోడ్లు మరమ్మతులు, మెరుగుదల పనులను వేగంగా పూర్తి



చేయాలన్నారు.విద్యుత్ తో పాటు పుష్కర ఘాట్ల వద్ద భద్రతా చర్యలు మరింతగా పెంచాలని, భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా ప్రమాద హెచ్చరికల బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. గోదావరిలో చలువ పందిళ్లు వేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ప్రచార గోడ పత్రికల్లో పుష్కర సమాచారం తెలుసుకోవడానికి అనువుగా క్యూ ఆర్ కోడ్ ముద్రించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, ఇరిగేషన్, పంచాయతి రాజ్, విద్యుత్, ఇరిగేషన్, దేవాదాయ, పంచాయతి రాజ్, ప్రణాళిక, ఆర్టీసీ, పర్యాటక, పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

విచ్చలవిడిగా ఇసుక లారీల ప్రయాణం

- ఇబ్బందుల్లో ప్రయాణికులు - పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని మల్లారం ఇసుక క్వారీ వద్దకు వస్తున్న ఇసుక లారీలు, వీటికి తోడుగా బొగ్గు లారీలు ప్రధాన రోడ్డుకు రెండు వైపులా విచ్చలవిడిగా వెళ్లడంతో ప్రయాణికులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై రెండు వరుసల్లో లారీలు వెళ్తుండడంతో జనం ప్రయాణించాలంటే జంకుతున్నారు. మండల పరిధిలోని మల్లారం, తాడిచెర్ల సంబంధించిన సందరెల్లి, జిల్లల్లపల్లిలో ప్రభుత్వం ఇసుక క్వారీలు నిర్వహిస్తుంది. దీంతో నిత్యం హైదరాబాద్, రంగారెడ్డి, వరంగల్, కరీంనగర్ తదితర నగరాలు, పట్టణాలకు లారీలు, టిప్పర్లలో ఇసుక రవాణాతో తరలిపోతుంది. నెల15రోజులుగా ఇసుక క్వారీల నుంచి అధికంగా తరలించేందుకు చర్యలు చేపట్టగా లారీలు భారీగా క్యూ కడుతున్నాయి. వేసవికాలం కావడంతో నగరాలు, పట్టణాల్లో ఇళ్ల నిర్మాణాలతో పాటు ఇతర పనులకు ఇసుక అవసరం పడగా భారీగా డిమాండ్ పెరిగింది. దీంతో ట్రాఫిక్ జాం అవుతుంది. ఆయా గ్రామాల్లో రోడ్డుపై నిలిచి ఉండడంతో రోజువారి పనులకు తీవ్ర ఆటంకం కలుగుతుంది. డబుల్ రోడ్డుపై రెండు వరుసల్లో లారీలు ఖాళీ, లోడ్ లారీలు పక్కపక్కనే నిలిచి ఉండడంతో మధ్య నుంచి ప్రయాణించడానికి రోడ్డు లేక జనం అవస్థలు పడుతున్నారు. కనీసం ద్విచక్ర వాహనాలు, ఆటోలు కూడా వెళ్లలేని పరిస్థితి ఉంది.



సమయ పాలన పాటించని వైనం

గతంలో విధులు నిర్వర్తించిన టీజీఎండీసీ అధికారులు, పోలీసులు సమయపాలన పాటించి ప్రమాదాలకు చెక్ పెట్టారు. సంబంధిత టీజీఎండీసీ, పోలీసుల ఆధ్వర్యంలో ఉదయం, సాయంత్రం వేళల్లో సమయపాలనతో లారీలకు అనుమతి ఇచ్చేవారు. ఉదయం 6గంటల నుంచి 9గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 9గంటల వరకు లారీలను నిలిపి అనుమతి ఇచ్చే వారు. ప్రస్తుతం కూడా మళ్లీ సమయ పాలనను ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

అసంసాఘిక శక్తులకు ఆశ్రయం కల్పించొద్దు

జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్

నవతెలంగాణ -ములుగు

ప్రజల రక్షణ, భద్రత-మా బాధ్యత అని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి అన్నారు.జిల్లాలోని వాజేడు మండలంలోని కోయ వీరాపురం గ్రామాన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత కోసం ములుగు జిల్లా పోలీసులు ఎల్లవేళలా పాటుపడుతూ ఉంటారని, అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమతో పంచుకోవచ్చని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

మావోయిస్టులకు ఎవరు కూడా ఆశ్రయం కల్పించవద్దని, వారి చేసే సంఘ విద్రోహ చర్యలలో పాలుపంచుకోవద్దని ప్రజలకు సూచించారు. అలా చేయడం వల్ల వారితో పాటు జైలుపాలు కావాల్సివస్తుందని హెచ్చరించారు. గ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు, మావోయిస్టులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. యువత చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామానికి రాకపోకలకు



ఇబ్బందిగా ఉన్నదని, ప్రభుత్వం తరపున రోడ్డు మంజూరు చేయించాలని జిల్లా ఎస్పీకి అభ్యర్థించారు. తమ గ్రామం పరిధిలో సిఆర్పిఎఫ్ క్యాంపు ఏర్పాటు చేయాలని, మావోయిస్టుల రాకపోకలను అరికట్టాలని, తమకు రక్షణ కల్పించాలని అభ్యర్థించారు. ప్రజల అభ్యర్థనలకు స్పందించిన జిల్లా ఎస్పీ రోడ్డు నిర్మాణ విషయమై త్వరలోనే కోయవీరపురం గ్రామానికి కొత్త రోడ్డు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సిఆర్పిఎఫ్ క్యాంపు ఏర్పాటు గురించి పరిశీలిస్తామని వీలైనంత తక్కువ సమయంలో క్యాంపు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ అనీష్ , వెంకటాపురం సిఐ కుమార్, ఎస్ఐలు రాజ్‌కుమార్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీంను సద్వినియోగం చేసుకోవాలి

అడిషనల్ కలెక్టర్ ఎల్ విజయలక్ష్మి

నవతెలంగాణ-గణపురం

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్‌ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ ఎల్ విజయలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని చెల్పూరు గ్రామపంచాయతీలో ఎల్ఆర్ఎస్‌పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అద్భుతమైన అవకాశాన్ని కల్పించిందని, ఎల్ఆర్ఎస్ కట్టే ఫీజుపై 25శాతం రాయితీని ప్రకటించిందన్నారు. ప్రజలందరూ ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకుని తమ భూములను క్రమబద్ధీకరించుకోవాలని ఆమె కోరారు. ఎవరికైనా సందేహాలు ఉంటే వెంటనే గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ



సంప్రదించాలన్నారు. ఎల్ఆర్ఎస్ కట్టడం వల్ల భవిష్యత్తులో బిల్డింగ్ పర్మిషన్లు సులభంగా తీసుకోవచ్చు అన్నారు. మార్చి 31వరకు మాత్రమే 25శాతం రాయితీ అవకాశం ఉందని, ప్రజలందరూ గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నరేష్, ఎంపీడీవో భాస్కర్, టీపిఓ సునీల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ గృహాల్లో నాణ్యమైన భోజనం అందించాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సీహెచ్ మహేందర్ జీ

నవతెలంగాణ-ములుగు

ప్రభుత్వ గృహాలలో ఉన్నపిల్లలు ప్రభుత్వ బిడ్డలేనని, సిబ్బంది వారి పట్ల అంకిత భావంతో వారి ఆలనా పాలనా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సీహెచ్ మహేందర్‌జీ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని బాలసదనం (బాలికలు) లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆధ్వర్యంలోని డిఐసి కమిటీ తనిఖీలు నిర్వహించారు. అనంతరం జిల్లా సంక్షేమాధికారి కె శిరీష అధ్యక్షతన జరిగిన సమావేశంలో డిఐసి చైర్మన్ జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ, తనిఖీ బృందం బాలసదనం (బాలికలు) లో త్రైమాసిక తనిఖీలు నిర్వహించిన అనంతరం బాలల సంరక్షణ గృహంలోని రికార్డులను పరిశీలించారు. హోమ్‌లో పిల్లలకు అందుతున్న ఆహారం, ఇతర సౌకర్యాలను గురించి పిల్లలతో ముఖాముఖి అడిగి తెలుసుకున్నారు. అనంతరం హోమ్‌లో ఉన్న సౌకర్యాలు నిబంధనల ప్రకారం ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ఆ తరువాత బాలికల హోమ్‌లో పాటించా ల్సిన భద్రతాపరమైన జాగ్రత్తలను గురించి బాలసదానం సూప రింటెండెంట్‌కు సూచించారు. పిల్లలకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలని మ్యాట్రన్‌కి సూచించారు. ప్రభుత్వ గృహాలలో ఉన్నపిల్లలు ప్రభుత్వ బిడ్డలే సిబ్బంది అంకిత భావంతో వారి ఆలనా పాలనా చూడాలన్నారు. అనంతరం జిల్లా సంక్షేమాధికారి కె శిరీష మాట్లాడుతూ జేజే చట్టంలోని



నిబంధనల ప్రకారం హోమ్‌ను పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. హోమ్‌లోని బాలికలకు మన సంరక్షణ గృహం అంటే స్వంత ఇల్లు అనే భావన కలిగేలా పిల్లతో ప్రేమ ఆప్యాయతతో మెలగాలని సిబ్బందికి సూచించారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సైకియాట్రిస్ట్ నమ్రత పిల్లలతో మాట్లాడి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి జే ఓంకార్, సైకియాట్రిస్ట్ నమ్రత, మెడికల్ ఆఫీసర్, ఎన్జీవో ప్రతినిధి నాగరాజు, సిసిఐ సూపరింటెండెంట్ సుమతి, మ్యాట్రన్ అరుణ, పిఓ (ఐసి) కష్ణవేణి, కౌన్సెలర్ రాణి, చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ సంధ్య, బాలసదనం సిబ్బంది, హోమ్‌లోని చిన్నారులు పాల్గొన్నారు.



విద్యుత్ ఉచ్చుల్లో పడి వేటగాడికి తీవ్ర గాయాలు

ఎంజీఎంలో చికిత్స పొందుతూ మృతి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ముగ్గురు వేటగాళ్లు కలిసి అటవీ జంతువులను వేటాడటానికి వెళ్లి కరెంటు షాక్‌కు గురై ఒకరు మృతి చెందిన సంఘటన ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని చిన్నబోయినపల్లి అటవీ ప్రాంతంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలోని (నందమూరినగర్) కొత్తగుడిసెల ప్రాంతానికి చెందిన తుమ్మ గంగయ్య(50) వన్యప్రాణులను వేటాడేందుకు వెళ్లి అతడు పెట్టినకరెంటు ఉచ్చులో పడి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. గంగయ్య, లొటపెటల నారాయణ, ఎద్దు లోకేష్‌లు కలిసి శుక్రవారం అర్ధరాత్రి చిన్నబోయినపల్లి అటవీప్రాంతంలో వన్యప్రాణులను వేటాడేందుకు వెళ్లారు. అక్కడ ముగ్గురు కలిసి 33కేవీ విద్యుత్‌లైన్‌కు కరెంటు ఉచ్చులు తగిలించే ప్రయత్నం చేశారు. ఇందులో గంగయ్య కర్ర పట్టుకొని కరెంటు వైర్లకు ఉచ్చుకు అమర్చిన వైర్ తగిలిస్తుండగా విద్యుదాఘాతానికి గురై శరీరం మొత్తం గాయాలు అయ్యాయి. ఈ విషయం గమనించిన లోకేష్, నారాయణలు భయ భ్రాంతులకు గురై అక్కడి నుంచి పారిపోయి వచ్చి కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ విషయం తెలుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సంఘటన స్థలానికి శనివారం ఉదయం చేరుకొని అతడిని రెండు కిలోమీటర్ల మోసుకుంటూ బయటకు తీసుకువచ్చారు. ఇదే క్రమంలో స్థానిక ఎస్సై తాజొద్దీన్ సమాచారం అందుకొని సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని 108లో ఏటూరునాగారం సామాజిక ఆస్పత్రికి తరలించారు. శరీరం మొత్తం కాలిపోయి ఉండడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం మృతి చెందినట్లు మృతుడి కుమార్తె మౌనిక తెలిపారు. ఈ విషయంపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు.



ఘనంగా ప్రపంచ నీటి దినోత్సవం

నవతెలంగాణ-ములుగు (వెంకటాపూర్)

మండలంలోని పాలంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ప్రాథమిక పాఠశాల పిల్లలచే కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ప్రధానోపాధ్యాయులు వీరేందర్, పంచాయతీ కార్యదర్శి రేవతి ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. తదనంతరం పాలంపేట గ్రామపంచాయతీ ఆవరణంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సిహెచ్ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా డాక్టర్ భవ్య, పాలంపేట ఏఎయం ములుగు బి శిరీష ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ వారు మాట్లాడుతూ మనం నిజజీవితంలో మనం ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలంటే ప్రతి నీటి బొట్టు ను ప్రకృతి నుండి వచ్చే ప్రతి నీటిచుక్కను ఆదా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిల్లలు ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకొని వ్యాసరచన డ్రాయింగ్ పోటీలు నిర్వహించి వారు వేసిన డ్రాయింగ్స్ ఈ సమావేశంలో డ్రాయింగ్ షర్ట్స్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ప్రతినిధులు సిహెచ్ శ్రీనివాస్, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ వీరేందర్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రాజిరెడ్డి, గ్రామపంచాయతీ సెక్రటరీ సబ్ సెంటర్ ఏఎన్ఎం సూర్యకాంత ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శిరీష, డాక్టర్ భవ్య, టెక్నికల్ ఎగ్జిక్యూటివ్ బొడ్డుపల్లి నాగరాజు, ఆపరేటర్ రాజేష్, కరోబార్ రమేష్, మహేష్, ఇదే కమిటీ చైర్మన్ గాలమ్మ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి టిఎల్ రవి

నవతెలంగాణ- ములుగు

సమయపాలన పాటించని ప్రభుత్వ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి టిఎల్ రవి డిమాండ్ చేశారు.విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో అనేక మైన సమస్యలు తమ దృష్టికి వచ్చాయని తెలిపారు. సమయపాలన లేకుండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు ములుగు మండలంలోని ముద్దనూరు తండా, పందికుంట, నౌశతండా ప్రభుత్వ పాఠశాలలో ఇష్టానుసారంగా ఉపాధ్యాయులు వచ్చి పోతున్నారని ఆరోపించారు. పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువు చెప్పలేని పరిస్థితిలో ఉన్న ఉపాధ్యాయులను కాంప్లెక్స్ హెచ్ఎం, మండల విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఆయా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ఆయా పాఠశాలలో కనీసం తాగునీరు, బాతురుములు, ఫ్యాన్లు లేక పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులు ఆగిపోతున్నాయని, వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు.

ఆటో బోల్తా : 20మందికి గాయాలు

నవతెలంగాణ-మహదేవపూర్

మంథని మండలంలోని బట్టుపల్లి గ్రామం నుండి 20మంది శనివారం ఆటలో రైతు కూలీ పనికి వెళ్తుండగా నాగేపల్లి స్టేజ్ వద్ద ఆటో బోల్తా పడింది. దీంతో కూలీలకు గాయాలు కాగా విషయం తెలుసుకున్న మంత్రి శ్రీధర్‌బాబు మంథని ప్రభుత్వాసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ రామకృష్ణ ఫోన్‌లో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. గోదావరిఖని మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ హిమబిందుతో మంత్రి మాట్లాడారు.

4

నవతెలంగాణ

జనగామ

ఆదివారం | మార్చి 23, 2025 | www.navatelangana.com

అర్హులకు రేషన్, పెన్షన్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డ్స్ , ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పాలకుర్తి మండలంలోని ఈరవెన్నులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే ముందు 6 గ్యారంటీల అమలు పేరుతో అధికారంలోకి వచ్చిందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు రేషన్‌కార్డులు, పెన్షన్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వక పోవడంతో పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని. ప్రజా సమస్యలు పట్టించుకోక పోవడం వల్లనే బి ఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారము ఇచ్చి 16 నెలలు గడిచినప్పటికీ పేదలకు ఇచ్చిన ముఖ్యమైన వాగ్దానాలకు అతీగతి లేకుండా పోయిందన్నారు. సర్వే బృందానికి అనేక విషయాలు ప్రజలు తీసుకొచ్చారని రూ.500లు గ్యాస్ డబ్బు లు ఖాతాలో పడటం లేదని రైతుభరోసా డబ్బులు పూర్తిగా అమలు కాలేదని చెబుతున్నారని తెలిపారు. కొత్త పెన్షన్ల ఊసే లేదని, రుణమాఫీ కూడా 40శాతం వరకే అయిందని సర్వేలో తేలిందని వివరించారు. అతి ముఖ్యమైన సంక్షేమ పథకం అర్హులను గుర్తించి రేషన్‌కార్డులు ఇప్పటికీ ఇవ్వకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఏదునూరి మదార్, గ్రామ నాయకులు కొనుకటి బుచ్చయ్య, కొంతం నాగరాజు, మహేందర్, పారిజాత తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధికి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి క్రింద ప్రభుత్వం ఉన్నత చదువులకై షెడ్యూలు కులాల విద్యార్థుల ఆర్థిక సహాయం కొరకు మే 19వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివద్ధి అధికారి డాక్టర్ బి విక్రమ్ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 సంవత్సరానికి గాను అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహాయానికి అర్హులైన వారు ఏదైనా నాలుగు సంవత్సరాల డిగ్రీ చదివిన లేక చివరిసంవత్సరం చదువుతున్న వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, అమెరికా, ఇంగ్లాండ్, స్విట్జర్లాండ్, కెనడా, న్యూజిలాండ్, సింగపూర్, సౌత్ కొరియా మొదలగు దేశాలలో ఉన్నత చదువు చదివేందుకు వెళ్లేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అభ్యర్థులు జీమాట్, జీఆర్ఈ, ఇంగ్లీష్‌ప్రొఫిసియెన్సీ పరీక్షలు పాస్ అయి ఉండాలని కుటుంబ వార్షిక ఆదాయం రూ.5 లక్షల లోపు కలిగి ఉండాలన్నారు. అర్హులైన ఆసక్తి గల అభ్యర్థులు http://telanganaepass.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

50శాతం రాయితీతో వ్యవసాయ పరికరాలు

జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

బ్యాటరీ పంపులు, తైవాన్ పంపులు, రోటవేటర్లు, విత్తనాలు నాటే మిషన్లు, కేజీ వీల్స్, కలుపు తీసే యంత్రాలు, గడ్డికట్టె యంత్రాలు, డ్రోన్లు,ట్రాక్టర్లు, నాగలి, పవర్ టిల్లర్ పరికరాలు మంజూరయ్యాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్ శనివారం తెలిపారు. ఎంపిక చేసిన రైతులు సంబంధిత కంపెనీలకు రాయితీ పోను మిగతా డబ్బులు డీడీలు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జనగామ జిల్లాకి 289 యూనిట్లు 69.89 లక్షలు మంజూరు అయినాయని తెలిపారు. ఈనెల 25లోపు ధరఖాస్తు ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. పథకాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోగలరని సూచించారు.

సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ మండలం పసరమడ్ల గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చొరువతో మంజూరు అయిన సిసి రోడ్ నిర్మాణం పనులకు జనగామ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, నాయకులు శివరాత్రి కుమార్, కృష్ణ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రకాష్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు కురేమ్మల రవి కుమార్, బడికె కృష్ణస్వామి, దూడల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

రూ.7 లక్షల ఎల్‌ఓసి పంపిణీ

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలం కేశిరెడ్డిపల్లి గ్రామానికి చెందినటువంటి పేద కుటుంబమైన నిమ్మ మదన్ మోహన్ రెడ్డి తనయుడు నిమ్మ మాన్విత్ అనే 9 సంవత్సరాల బాలుడు చెవికి సంబంధించిన వ్యాధితో బాధపడుతుండగా ఆసుపత్రిలో కోక్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్స అవసరమని దానికి 10 లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలుసుకున్న కుటుంబ సభ్యులు జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డికి తెలియజేయడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే 7 లక్షల ఎల్‌ఓసిని మంజూరు చేయించిమంజూరు పత్రాన్ని వారికి అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఎల్‌ఓసీ ని మంజూరు చేయించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

నేడు ఉచిత వైద్య పరీక్షలు

నవతెలంగాణ-పాలకుర్తి

మండల కేంద్రంలో గల ఓం సార్ ఆసుపత్రిలో నేడు ఆదివారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని డాక్టర్ కల్సన్ మాచర్ల బిక్షపతి తెలిపారు. శనివారం ఓం సార్ ఆసుపత్రి వైద్యాధికారి కె.అపర్ణతో కలిసి డాక్టర్ బిక్షపతి మాట్లాడుతూ లివర్ ఆరోగ్యం అంచనా వేసేందుకు, కొవ్వు శాతాన్ని నిర్ధారించేందుకు ఫిబ్రో స్కాన్‌తో పాటు ఎముకలలోని ఖనిజాల పరిణామాన్ని గుర్తించి అంచనా వేసేందుకు బిఎండి పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉదయం 8 గంటలకు ఆసుపత్రికి చేరుకోవాలని సూచించారు. ఉచిత వైద్య పరీక్షల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఉద్యమకారుల ఫోరం జిల్లా కన్వీనర్‌గా యాకయ్య గౌడ్

నవతెలంగాణ-పాలకుర్తి



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జనగామ జిల్లా కన్వీనర్ గా మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన గౌడ జనహక్కులపోరాటసమితి రాష్ట్ర కన్వీనర్ మొలుగురి యాకయ్య గౌడ్‌ను నియమిస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా చైర్మన్ నందగిరి రజినీకాంత్ లు నియామక పత్రాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా యాకయ్య గౌడ్ మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారుల పాత్ర మరువలేనిదని తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన మట్ట శ్రీను రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శ్రీనును పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. తిరుమలగిరికి మారుజోడు పుల్లమ్మ అనారోగ్యంతో బాధపడు తూ మృతి చెందడంతో మండలంలోని బమ్మెరకి కొండ భద్రయ్య అనారోగ్యంతో మతి చెందగా పుల్లమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కొండ భద్రయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పుల్లమ్మ, భద్రయ్య మతి చెందడం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటన్నారు. కార్యకర్తల కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో గల రాజు మెస్ ను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, నాయకులు ధార శంకరయ్య, సత్యనారాయణ రావు, నాగరాజు తో పాటు బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సీ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ

విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన భాషా షేక్ అన్నారు. పదవ తరగతి పరీక్ష లు జరుగుతున్న సందర్భంగా శనివారం స్థానిక సెయింట్ మేరీస్ స్కూల్, ధర్మకంచ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా చూసి..విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్దీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా..? ఎన్ని గంటలకు ప్రశ్న పత్రాలు కేంద్రానికి చేరుకున్నాయి, ఆ సమయంలో పోలీస్ ఎస్కార్ట్ ఉందా? తదితర వివరాలను చీఫ్ సూపరింటెండెంట్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తాగునీటి వసతి అందుబాటులో ఉందా? లేదా? అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ అధికారులకు సూచించారు. ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం ఉండకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా, పక్కాగా పరీక్షలు జరిపించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సహాయ సంచాలకులు రవికుమార్ (ప్రభుత్వ పరీక్షల విభాగం), చీఫ్ సూపరింటెండెంట్ లు శోభన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సజావుగా ధాన్యం సేకరణ ప్రక్రియ చేపట్టాలి : కలెక్టర్

రైతులు ఇబ్బందులు పడకూడదు... ట్రాకింగ్ సిస్టం ఉండాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రబీ సీజన్ 2024-25లో ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా చేపట్టాలని కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సంబంధించి ధాన్యం కొనుగోలు పైన శనివారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో వివిధ శాఖలకు చెందిన అధికారులతో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రబీ 2024-25 సంవత్సరానికి సంబందించి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా సంబంధిత అధికారులు, కేంద్రాల నిర్వాహకులు అంకితభావంతో కృషి చేయాలని ఆదేశించారు. రైతులు ఎక్కడ కూడా ఏ దశలోనూ ఇబ్బందులు తలెత్తకుండా నిర్దిష్ట ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. గతంలో ఎలాంటి ఇబ్బందులు రాలేదని, ఈసారి కూడా అలాగే సాఫీగా ధాన్యం కొనుగోలు జరగాలన్నారు. జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులో ఉంచేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. మొత్తం 3,75,453 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా వేయగా, అందులో 2,35,954 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కి లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇందులో 62013 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం, దొడ్డు రకం 1,73,941 మెట్రిక్ టన్నులు సేకరించాలని అంచనా వేశామన్నారు. దీనిని దష్టిలో పెట్టుకుని ఈసారి జిల్లాలో 300 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, వీటిలో సన్న ధాన్యం సేకరణ కోసం 119 కేంద్రాలు, దొడ్డు ధాన్యం సేకరణకు 181 కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంటాయని కలెక్టర్ వివరించారు. సహకార సంఘాల



ఆధ్వర్యంలో 134కేంద్రాలు, ఐకెపి 164, డీసీఎంఎస్ ద్వారా 2, మొత్తం 300 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం 'ఏ' గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ. 2320, సాధారణ రకానికి రూ. 2300 ధర చెల్లించడం జరుగుతుందన్నారు. మద్దతు ధరతో పాటు సన్నాలకు క్వింటాకు రూ.500 బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలోనూ రైతులకు అవసరమైన అన్నిమౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

రైతుల నుండి ఫిర్యాదు రాకుండా ....

రైతుల నుండి ఏ చిన్న ఫిర్యాదు సైతం రాకుండా చూసుకోవాలని, ధాన్యం సేకరణలో క్షేత్రస్థాయి అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ గోపిరాం, డిఆర్డీఓ వసంత, డిఎం సివిల్ సప్లై హతీరామ్, డీఏఓ రామారావునాయక్, కో-ఆపరేటివ్ అధికారి రాజేందర్‌రెడ్డి, మార్కెటింగ్ అధికారి నరేందర్, రైస్‌మిల్లర్లు, డీపీఎం, రవాణా శాఖ అధికారి పాల్గొన్నారు.

27న స్థానిక సమస్యలపై తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా



నవతెలంగాణ-బచ్చన్నపేట

గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సర్వేలు నిర్వహించి స్థానిక సమస్యలపై అధికారులకు వినతి పత్రాలు అందజేసి ఈనెల 27న నిర్వహించేటు వంటి తహసిల్దార్ కార్యాలయాల ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పార్టీ మండల కమిటీ సభ్యులు మినాలాపురం ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి**

ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదన్నారు గ్రామాల్లో రేషన్ కార్డులు లేక పెన్షన్లు రాక ఇండ్లు లేక ఒక కుటుంబంలో ముగ్గురు కాపురాలు చేసే పరిస్థితి దాపురించిందన్నారు రైతులకు రుణమాఫీ పూర్తిగా కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు స్థానిక సమస్యలైనటువంటిడ్రైనేజీ వ్యవస్థ వేసవికాలంలో త్రాగునీటి ఇబ్బంది ఏర్పడిందన్నారు దేవాదుల ప్రాజెక్టు ద్వారా చెరువు కుంటలు నింపకపోవడంతో రైతుల వరి పొలాలు పూర్తిగా ఎండిపోయాయన్నారు వెంటనే అధికారులు స్పందించి ఇప్పటికైనా దేవదుల ద్వారా చెరువు కుంటల నింపాలని రైతులను ఆదుకోవాలని కోరారు స్థానిక సంస్థలపై గ్రామాల్లో పార్టీ బందాలు సర్వేలు నిర్వహించి వచ్చిన ప్రజా సమస్యలపై ఈనెల 27న తాసిల్దార్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజయేందర్ సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మండల కమిటీ సభ్యులు బైరగోని బలరాములు తాడెం రాములు అన్న బోయిన రాజు మన్నె లక్ష్మి కల్పన గోల్కొండ ఈదమ్మ ఇంజ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు

భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జోగు ప్రకాష్

నవతెలంగాణ-జనగామ

అక్రమ అరెస్టులతో పోలీసులు ప్రజా ఉద్యమాలను ఆపలేరని తెలంగాణ భవన నిర్మాణ అదర్స్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ కార్మిక సంఘం (సిఐటియు) అనుబంధం సంఘం భవనిర్మాణ కార్మిక జిల్లా అధ్యక్షులు జోగు ప్రకాష్ అన్నారు. శనివారం జరగ పట్టణంలో మండలాల కెళ్ళి కార్మిక సంఘాల నాయకుల పోలీసులు అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు. శనివారం అసంఘటిత రంగ కార్మికుల మహాధర్నాకు హాజరు అయ్యేందుకు హైదరాబాద్ బయలుదేరిన జనగామ కు చెందిన భవన ఇతర నిర్మాణ కార్మికులను ఎక్కడికక్కడ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా జోగు ప్రకాష్ మాట్లాడుతూ కార్మిక సంఘాల నాయకుల అక్రమ అరెస్టులను ఆపాలని కోరారు. కార్మిక నాయకుల అక్రమ అరెస్టులను సిఐటియు తీవ్రంగాఖండిస్తుంది అన్నారు. కార్మిక సంక్షేమానికి బడ్జెట్లో ఎలాంటి బడ్జెట్లు కేటాయించకపోవడం చాలా బాధాకరమని అన్నారు.రాష్ట్ర అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశపెట్టిన 2025- 26 వార్షిక బడ్జెట్లో రాష్ట్రంలో ఉన్న ఉద్యోగ, కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధంగా రాష్ట్ర బడ్జెట్ ఉందని అన్నారు. వారికి మేలు చేసేలా బడ్జెట్ సవరించాలని కోరారు.

రూ.3,04,965 కోట్లు ప్రవేశపెట్టిన బడ్జెట్ కోటి 50 లక్షల మంది ఉన్న కార్మికులకు కేవలం రూ.900 కోట్లు మాత్రమే ప్రభుత్వం కేటాయించి నిరుత్సాహపరిచిందన్నారు. లక్షల సంఖ్యలో ఉన్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల పెంపు గురించి ప్రస్తావనలేదు లేదన్నారు.



గ్రామపంచాయతీ మున్సిపల్ స్కీం వర్కర్ల వేతనాలు వెంపదల గురించి బడ్జెట్లో కేటాయింపులు లేవు అన్నారు. హమాలి, ట్రాన్స్పోర్ట్ అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం పట్టించుకోకుండా ఉందని ఆవేద వ్యక్తి చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర బడ్జెట్లు సవరించి కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు. లేకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున కార్మికు లను ఒకటి చేసి ఆందోళనలు పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తాండ్ర ఆనందం, హమాలి సంఘం జిల్లా అధ్యక్షులు గూడెల్లి రాజు, మున్సిపల్ అధ్యక్ష కార్యదర్శులు పెద్దగల సుధాకర్ మసి రాజు బోట్ల నాగరాజు కళ్యాణం లింగం శీను లు ఉన్నారు.

పాత కాంగ్రెస్ నాయకుల కలవరం



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ఇటీవలి జరిగిన సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన సమావేశంలో పాత కాంగ్రెస్ నాయకులమని పేరు పెట్టిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి తమకు ఇందిరవర్గమనే పేరుతో ఒక్కరికి కూడా స్టేజ్, వీఐపీ, వీవీఐపి పాసులు ఇవ్వలేదని ఆరోపించారు. శనివారం నియోజక వర్గకేంద్రంలో ఏడు మండలాల కాంగ్రెస్ పార్టీ ఇందిర వర్గీయులు, శ్రేణులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలవరాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్నా, పార్టీ జెండా మోసి , కష్టపడిన శ్రేణులను విస్మరిస్తూ, కొత్తగా కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకుని గతం నుంచి కష్టపడిన పార్టీని నమ్ముకున్న వారిని నట్టేట ముంచే ప్రయత్నం స్థానిక ఎమ్మెల్యే చేస్తున్నారన్నారు. 30ఏండ్ల నుంచి మేం జెండాలు మోసి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడితే.. ఇప్పుడొచ్చిన వారు తమను హేళన చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. కొందరైతే ఇతర పార్టీలకు వెళ్లి, డబ్బులు సంపాదించుకుని తిరిగి మరలా అధికారంలోకి వచ్చిన పార్టీలో పెత్తనం చెలాయిస్తున్నారని అన్నారు. నియోజకవర్గ ఇంచార్జీ ఇందిరను చెల్లిగా ప్రస్తావించి, కనీసం వారి వెంట ఉన్నవారికి కనీసస్థానం కల్పించడంలో ప్రస్తుత నాయకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు.

పార్టీలో కష్టపడ్డందుకు పదవులు, కాంట్రాక్టరు పనులు అడుగుతలేమని, గుర్తించాలని పార్టీ కోసం సేవచేసిన వారిగా పరిగణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ కార్యక్రమాలకు ఎలాంటి పిలుపు ఇవ్వడం లేదని, కనీస గుర్తింపు కూడా పార్టీ ఇవ్వడం లేదన్నారు. పార్టీ అధిష్టానం, జిల్లా అధ్యక్షులు పట్టించుకోవాలని కోరారు. ఇదే పరిస్థితి కొనసాగితే నియోజకవర్గం వ్యాప్తంగా డిసిసి, పిసిసి, ఏఐసీసీ స్థాయిలో పాత కాంగ్రెస్ శ్రేణులం అనబడుతున్న వారమంతా ఆందోళన చేపడతామని, పార్టీకి సేవ చేసిన వారిగా ఢిల్లీకైనా వెళ్లి పోరాడుతామని హెచ్చరించారు.

పదేళ్ల బీఆర్ఎస్ అక్రమ పాలనలో ఎన్నో

కడియం అణిచివేత సరైందికాదు

ఒడిదుడుకులు ఎదుర్కొంటూ, కాంగ్రెస్ పార్టీని కంటికి రెప్పలా కాపాడుకొని జెండాలు మోసి కటౌట్లు కట్టి,జెండాలు మోసి, ప్రాణాలకు తెగించి అధికారంలోకి రావాలని ఆకాంక్షతో కాంగ్రెస్ పార్టీ కంటికి రెప్పలా కాపాడుకొని, కార్యకర్తలను కడియం శ్రీహరి ఇప్పుడు పార్టీలోకి చేరి పాత కాంగ్రెస్ వర్గీయులను విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ నాయకు రాలు సింగపురం ఇందిరను కనీసం సీఎం సభకు రాకుండా అడ్డుకున్నారన్నారు.

నియోజక వర్గ పార్టీ ఇంచార్జీ ఇందిర నియమించిన నామినేటెడ్ పదవులకు ఎసరు పెడుతూ చీమలు పెట్టిన పుట్టలలో పాములు దూరినట్లుగా వారందరినీ తొలగిస్తూ కాంగ్రెస్ పార్టీ, అధికారంలో లేకున్నా పార్టీ ఉన్నతి కోసం పాటుపడిన ఇందిరా వర్గీయులను కనుమరుగు చేయాలని కాంక్షతో ఎమ్మెల్యే కడియం అక్కస్సుతో తమలను అణగదొక్కుతున్నారని మండిపడ్డారు. దొంగలను చేర్చుకుని సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకోసం కష్టపడిన కార్యకర్తలను మరవొద్దని అన్నారు.

ఈకార్యక్ర కొత్తపల్లి బిక్షపతి, నారగోని పద్మ, కంఢ్లకోల బాలరాజు, సింగపురం దయాకర్, చేపూరి రాజశేఖర్, బత్తిని ఎల్లా గౌడ్, మునిగల బిక్షపతి, కనకం ప్రవీణ్, భైరపాక ఏలియా, గన్నారపు రవి, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రజెండాతోనే ప్రజా సమస్యలు పరిష్కారం

- **బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి**
- **ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి**
- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు**



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ప్రజా సమస్యలు ఎర్రజెం డా సీపీఐ(ఎం) పార్టీతోనే పరిష్కారమవుతాయని ఆపార్టీ జి ల్లా కార్యదర్శివర్గ సభ్యులు రా పర్తిరాజు అన్నారు. మండలం లోని ఇప్పగూడెంలో శనివా రం గ్రామకమిటీ సభ్యులు వంగపండ్ల సోమయ్య అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తిరాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని ఆరు గ్యారంటీలను పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక కులం , మతోన్మాదంతో విద్వేషాలు ప్రజల్లో పెంచారన్నారు. దేశవ్యాప్తంగా ఐక్య ప్రజల్లో అంతరాలను సృష్టించారన్నారు. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ ప్రజలపై భారాలు మోపుతూ, ధరలు పెంచడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారన్నారన్నారు. రానున్న కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలుపోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మండలంలోని గ్రామాల్లోని సమస్యలపై నేటి నుంచి సర్వే నిర్వహిస్తుందని ఈనెల 27న మండల కేంద్రంలో ధర్నా ఉంటుందని మండల కార్యదర్శి మునిగెల రమేష్ అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయన్నారు.

ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కోడెపాక యాకయ్య, మండల కమిటీ సభ్యులు కత్తుల రాజు, తోడెంగల ఐలయ్య, గ్రామశాఖ కార్యదర్శి పోలాస కిష్టయ్య, రామగోనిసతీష్, దాసరికొమురయ్య, లింగనబోయిన రాజు, నెలమంచ రామిరెడ్డి, దైద కుమార్ తదతరులు పాల్గొన్నారు.

సాగునీటికై కాలువల్లో పూడిక తీయించాలి

- **ఓఎన్ఎం ద్వారా అభివృద్ధి చేయాలి**
- **పదేళ్లుగా కాలువలను పట్టించుకోలేదు**
- **పాలకుర్తిలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి**
- **అసెంబ్లీలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి నియోజకవర్గంలోని రైతుల పంట పొలాలకు సాగునీరు అందించేందుకు కాలువల్లో పూడిక తీత పనులను చేపట్టాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సూచించారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా శనివారం జీరో అవరణలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ దేవాదుల కాలువలను తవ్వి ఏళ్ల గడుస్తున్నప్పటికీ కాలువల్లో ఉన్న పూడికతీతను తొలగించడంలో 10 సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. కాలువల ద్వారా రైతులకు సక్రమంగా సాగునీరు అందించాలని సంకల్పంతో సొంత ఖర్చులతో కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టామని అసెంబ్లీలో వివరించారు. నియోజకవర్గంలోని మరికొన్ని కాలువల్లో పూడికతీత పనులు అలానే ఉన్నాయని ఓఎన్ఎమ్ ద్వారా అభివద్ధి చేయాలని సూచించారు. పూడికతీత పనులు చేపట్టకుంటే రైతులకు సకాలంలో సాగునీరు అందదని అసెంబ్లీ దష్టికి తీసుకువచ్చారు.

10 ఏళ్లలో చేయలేని అభివద్ధిని 15 నెలల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేసి చూపిందని వివరించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పట్ల విమర్శలు మాని అభివద్ధి సంక్షేమ పథకాలకు బాసటగా నిలవాలని సూచించారు. పాలకుర్తి నియోజకవర్గం లో ఇళ్లపై నుండి 11 కెవి విద్యుత్ తీగలు ఉన్నాయని, వాటిని తొలగించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దష్టి పెట్టి విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని సూచించారు.

కొమ్మూరిని పరామర్శించిన ఝాన్సీరెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

కాంగ్రెస్‌పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి సత్తమ్మ ఇటీవలే మతి చెందడంతో శనివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి కొమ్మూరి ప్రతాపరెడ్డి స్వగ్రామం సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం నర్సాయపల్లిలో సత్తమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కొమ్మూరి ప్రతాపరెడ్డిని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, నాయకులు తోటకూరి పాండుకృష్ణ, కాసారపు ధర్మారెడ్డి, ఓడపెల్లి రవి, మాసంపల్లి సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పాలన దినోత్సవం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని చిక్కులోనిగూడెం పాఠశాలలో శనివారం స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలుగా దేవరబోయిన సాత్విక, సబ్జెక్టు టీచర్స్ గా చిక్కుడు లక్ష్మీ ప్రియ, చింతల రిషిక, చిక్కుడు మధు , దేవరబోయిన సాయి తేజ, దేవరబోయిన సాయి చరణ్ ,యంఈఓ గా దేవరబోయిన యశ్వంత్, వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తాళ్ళపల్లి లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ చక్కటి ప్రతిభను కనబరిచి, ఉపాధ్యాయులుగా విద్యార్థులకు ఒక రోజు విద్యా బోధన చేసిన స్వయం పాలన ఉపాధ్యాయ దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గూడెల్లి కష్ణ మాట్లాడుతూ.. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు పాఠాలు నేర్పడం ఎంత కష్టంతో కూడుకున్న పనియో విద్యార్థులకు అర్థమై ఉంటుందని చెప్పారు. కాబట్టి విద్యార్థుల శ్రేయస్సును దష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయులు చెప్పే ప్రతి విషయాన్ని శ్రద్ధతో విద్యార్థులు నేర్చుకొని ప్రయోజకులు కావాలని కోరారు. చివరిగా విద్యార్థులు ప్రతిస్పందనలు తెలియజేస్తూ చిన్నపిల్లలకు చదువు చెప్పడం అంత ఆషామాషీ కాదని అర్థమైందని , విద్యార్థుల బాగు కోసం నిరంతరం పాపటుపడే ఉపాధ్యాయుల కోసం ఋణపడి ఉంటామని తెలిపారు.మొత్తం మీద స్వయం పాలన దినోత్సవం మాలో స్థైర్యం, ధైర్యం ఆత్మవిశ్వాసాన్ని మరియు సంతోషాన్ని నింపిందని తెలిపారు.

నాటుసారా స్థావరాలపై దాడులు

నవతెలంగాణ-బయ్యారం:

సారాయి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శనివారం మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని బయ్యారం మండలంలోని చుంచుబంధం తండాలో మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ టీంలు సంయుక్తంగా మహబూబాబాద్ ఎక్సైజ్ సీఐ జి.చిరంజీవి ఆధ్వర్యంలో సారాయి స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో ముద్దాయిలపై కేసులు నమోదు చేయడం జరిగిందని, బెల్లం పానకం ధ్వంసం చేయటం జరిగిందని తెలిపారు. సారాయి రవాణాకు ఉపయోగిస్తున్నటువంటి ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగిందని, వారిని సంబంధిత తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేయటం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు లు జి.మౌనిక, ఆర్.కిరీటి, హెడ్ కానిస్టేబుళ్లు మధు, శ్రీనివాస్, కానిస్టేబుళ్లు యాదగిరి, రాజు, శేఖర్, వెంకన్న, నర్సింగరావు, భవాని తదితరులు పాల్గొన్నారు.

జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరును నామకరణం చేయాలి



నవతెలంగాణ-బయ్యారం:

జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరును నామకరణం చేయాలని గౌడ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం నందు పాపన్న గౌడ్ విగ్రహానికి పాలాభిషేకం చేసి జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌గా నామకరణం చేయాలని సంఘీభావం తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఏజెన్సీ గౌడ్ పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు ఉమ్మగాని సత్యం, మండ రాజన్నలు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న స్వగ్రామం ప్రస్తుతం జనగాం జిల్లా పరిధిలో ఉన్నందున జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌గా నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. జనగామలో పోరాడుతున్న గౌడ కులస్తులకు సంఘీభావం తెలిపారు. ఈకార్యక్రమంలో బసవ వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ కత్తి రమేష్, కొత్త వినయ్ బాబు, మోడం సారయ్య, కంకటి నారాయణ, మండ రవి, వల్లాల వెంకన్న, గండు నరేష్ కుమార్, గండు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లను వ్యతిరేకించాలి



- ఉక్కు పరిశ్రమ ఊసేలేని బడ్జెట్‌లు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుంట ఉపేందర్

నవతెలంగాణ-బయ్యారం:

ఉక్కు పరిశ్రమ ఊసే లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లను ప్రజానీకం వ్యతిరేకించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుంట ఉపేందర్ పిలుపునిచ్చారు. శనివారం వెంకన్న అధ్యక్షతన సీపీఐ(ఎం) మండల జనరల్ బాడీ సమావేశం వేజెళ్ళ సైదులు రావు భవనంలో జరిగింది. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేక కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని విమర్శించారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు గురించి ప్రస్తావించక పోవడం దారుణమన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ధనవంతులు చెల్లించే ప్రత్యక్ష పన్నులను తగ్గించి మధ్యతరగతి పేదలు చెల్లించే పరోక్ష పన్నులను పెంచారని విమర్శించారు. కార్పొరేట్ పన్నులు 30 శాతం నుంచి 22 శాతం తగ్గించారాని, ప్రజలు కొనుగోలు చేసే అన్ని వస్తువుల ధరలు పెరిగినందున వాటి ద్వారా అన్ని రకాల పన్నులు పెరిగి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ విడిపోయే క్రమంలో తెలంగాణ అభివృద్ధికి ఇచ్చిన విభజన హామీలను అమలు చేయడానికి కేంద్ర బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. విభజన హామీలో ప్రధానమైన బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు గురించి అతీగతి లేదన్నారు. 2014 నుంచి బయ్యారం ఉక్కు పరిశ్రమను నినాదంగా వాడుకొని ఓట్లు సంపాదించుకొని అధికారంలోకి వస్తున్నారని ఆరోపించారు. బయ్యారంలో ఉక్కు సహజ వనరులలో నాణ్యత లేదని పాలకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సింగరేణి పరిశ్రమ భాగస్వామ్యంతో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని బైలాడీలా నుంచి బయ్యారం వరకు 150 కిలోమీటర్లు రైల్వే లైన్ వేసి ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని గత రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చి విస్మరించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఉక్కు పరిశ్రమపై అసెంబ్లీలో ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు మండా రాజన్న, మండల కార్యదర్శి నంబూరి మధు, నాయకులు వల్లాల వెంకన్న, నిడికొండ చంటి, అంగిరేకుల నాగేశ్వరరావు, విజయ, మోహన్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేయాలి..

- వీరభద్ర స్వామి, కందిగిరిగుట్ట అభివృద్ధికి నిధులివ్వాలి
- అసెంబ్లీలో ప్రభుత్వ విప్, డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాబాద్ జిల్లాలో కలెక్టరేట్‌కు సమీపాన ఉన్న శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం సంబంధించిన భద్రకాళి చెరువు, కందికొండ దగ్గర ఉన్న లక్ష్మీనరసింహస్వామి కందిగిరిగుట్ట అభివృద్ధికి నిధులివ్వాలని, ఈ ప్రాంతంలో టూరిజం అభివృద్ధి కావడానికి అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. శనివారం తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆయన ప్రస్తావించారు. కురవి వీరభద్ర స్వామి పరిధిలో ఉన్న భద్రకాళి చెరువు బ్రహ్మోత్సవాల సందర్భంగా తెప్పోత్సవం నిర్వహిస్తారని, దీనికి నిధులు కేటాయించి టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేసినట్లయితే జిల్లా కేంద్రానికి సమీపాన ఉన్న ఈ ప్రాంతం మరింతగా అభివృద్ధి కావడానికి దోహదపడుతుందని ఆయన అసెంబ్లీలో ప్రస్తావించారు. అంతేగాక కందికొండ దగ్గర ఉన్న లక్ష్మీనరసింహస్వామి కందిగిరి గుట్ట జాతరకు జిల్లాలో 40 శాతం ఉన్న గిరిజనులు ఈజాతరకు వస్తారని ఈరెండిటికి దేవదాయ శాఖ, టూరిజం శాఖ నుండి నిధులు కేటాయించి మంజూరు చేయాలని ఆయా శాఖల మంత్రులను ఆయన కోరారు. డోర్నకల్ నియోజకవర్గంలో యుక్త వయసులో భర్తను కోల్పోయి ఒంటరి మహిళగా ఉంటున్న మహిళల కోసం ఆర్థిక అభివృద్ధి సాధించడానికి వారికి ఏదైనా సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. కుటుంబ తగాదాలలో మానసిక ఒత్తిడితో ఆత్మహత్యలు చేసుకోవడంతో కుటుంబాన్ని సాదలేక ఒంటరి మహిళలు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని వారందరికీ ప్రభుత్వం ఆర్థిక తోడ్పాటు అయ్యే విధంగా చూడాలని ఆయన ప్రభుత్వాన్నికి విజ్ఞప్తి చేశారు.

ఫోక్సో బాధితుల ఖాతాల్లో రూ. 20.75 లక్షలు జమ

- భరోసా సెంటర్‌ను సందర్శించి సేవలను సమీక్షించిన ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్



నవతెలంగాణ-మహబూబాబాద్

ఫోక్సో బాధితుల ఖాతాలో 20.75 లక్షలు జమ చేసినట్లు ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ తెలిపారు. శనివారం ఆయన మహబూబాబాద్ హలో భరోసా సెంటర్‌ను సందర్శించి, అందిస్తున్న సేవలను సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ చొరవ తో 2022 నుంచి 2024 వరకు భరోసా కేంద్రం ద్వారా 56 మంది బాధితులకు ప్రభుత్వం తరపున రూ.20,75,000 (ఇరవై లక్షల డెబ్బై ఐదు వేల రూపాయలు) బాధితుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేసినట్లు తెలిపారు. ఈపరిహారం కేవలం మంజూరైన మొత్తం జిల్లా ఎస్పీ ప్రత్యేక ఆసక్తితో సంబంధిత అధికారులతో చర్చించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వెంటనే విడుదల చేయించిన విషయంపై కృషి చేసిన డీఎస్పీ తిరుపతి రావు, రూరల్ సీఐ సర్వయ్యలను ప్రత్యేకంగా అభినందించారు.

ఎఫ్ఐఆర్ దశలో 50 మంది బాధితులకు రూ. 12,50,000, చార్జీషీట్ దశలో 23 మంది బాధితులకు రూ. 5,75,000, తీర్పు (జడ్జిమెంట్) దశలో 5 మంది బాధితులకు రూ. 2,50,000 అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ భరోసా నిర్వహణ బాధ్యులకు కొన్ని సూచనలు ఇచ్చారు. బాధితుల ఖాతాల్లోకి పరిహారం వేగంగా జమ చేయడానికి భరోసా యంత్రాంగం మరింత సమర్థంగా పని చేయాలని సూచించారు. బాధితులకు మానసిక, లీగల్ కౌన్సెలింగ్‌ను మరింత బలోపేతం చేసి, వారికి తగిన సహాయం అందించాలన్నారు. భరోసా కేంద్రం సేవల గురించి మరింత అవగాహన కల్పించేందుకు స్కూల్స్, కాలేజీల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మహిళలు, చిన్నారులు వేధింపుల నుంచి రక్షణ పొందేలా పోలీస్, భరోసా సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. భరోసా కేంద్రం మహిళలు, చిన్నారుల రక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని, అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన సాయం పొందేందుకు ప్రజలు దీనిని వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు. ఈకార్యక్రమంలో భరోసా టీం జ్యోష్న, జయశ్రీ, పార్వతి, రేణుక, మౌనిక, ఎస్బీ సీఐ చంద్రమౌళి, రూరల్ సీఐ సర్వయ్య రూరల్ ఎస్సై దీపికా, షీటీం ఎస్సై సునంధ, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీ లక్ష్యం పూర్తి చేయాలి



- అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

నవతెలంగాణ-మహబూబాబాద్

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు లక్ష్యం పూర్తి చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పు అన్నారు. శనివారం కలెక్టరేట్ మొదటి అంతస్తులోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు, పన్నుల వసూలు, ఎల్ఆర్ఎస్ తదితర అంశాలపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సంబంధిత సిబ్బందితో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పోలి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్ఆర్ఈజీఎస్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల లక్ష్యం పూర్తి చేయుటకు అందరు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కూలీల సంఖ్య పెంచి వంద రోజులు పని దినాలు కల్పించాలన్నారు. ప్రస్తుత ఎండాకాలం దృష్ట్యా ఉదయం 11 గంటల లోపు పనులు పూర్తి అయ్యేలా చూడాలన్నారు. కూలీలకుత్రాగునీరు, ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. మార్చి 31 ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా ప్రభుత్వం సూచించిన నిబంధనలు ప్రకారము గ్రామపంచాయతీ మున్సిపల్ పరిధిలో ఇంటి పన్నులు, నల్లా పన్నులు 100 శాతం వసూళ్లు చేయాలన్నారు. గ్రామాలు, మున్సిపల్ పరిధిలో అంతర్గత రోడ్లు, పెండింగ్ పనులు తదితర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్ పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి 25 శాతం సబ్సిడీ కల్పించి ఫీజు చెల్లించిన వారికి ప్రొసిడింగ్ కాపీలు మంజూరు చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీవో ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనరాజు, డీపీవో హరిప్రసాద్, పంచాయతీరాజ్ ఈఈ విద్యాసాగర్, డీఎల్పీవోలు పుల్లారావు, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

కొండలమ్మ జాతరకు ముందే బీటీ రోడ్డు నిర్మించాలి

- స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, అధికారులు స్పందించాలి
- సీపీఐ(ఎం) గ్రామశాఖ అధ్వర్యంలో అందోళన

నవతెలంగాణ-గార్ల:



మండలంలోని పినిరెడ్డి గూడెం గ్రామ సమీపంలో ఉన్న కొండలమ్మ దేవాలయంలో ఉగాది జాతర సమీపిస్తున్న తరు ణంలో కంకర తేలిన రోడ్డుపై భక్తులు ఇబ్బందులు పడే అవకాశం ఉందని వెంటనే బీటీ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని సీపీఐ(ఎం) మండల నాయకులు వంగూరి వెంకటేశ్వర్లు, మల్లెల నాగమణిలు డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) గ్రామ శాఖ అధ్వర్యంలో శనివారం గ్రామస్తులతో కలిసి కొండలమ్మ దేవాలయం ఎదురుగా కంకర తేలిన రోడ్డు పై రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో శేరిపురం క్రాస్ రోడ్డు నుండి దేవాలయం వరకు రూ.80 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే హరిప్రియా అసెంబ్లీ ఎన్నికలకు ముందు శంకుస్థాపన చేసి సుమారుగా 15 నెలలు దాటిన బీటీ రోడ్డు నిర్మాణం అసంపూర్తిగా ఉండి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 28 నుండి ఉగాది సందర్భంగా అంగరంగ వైభవంగా కొండలమ్మ జాతర మూడు రోజుల పాటు జరగనున్నాయని ఈ జాతర కు ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల నుండి వేలాదిమంది భక్తులు తరలి వస్తారని స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి జాతరకు ముందే భక్తులకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని, గోపాలపురం నుండి పినిరెడ్డిగూడెం మీదుగా బాలాజీ తండా వరకు శిథిలావమైన రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో శాఖ కార్యదర్శి వంగూరి కొండయ్య, మాజీ ఎంపీటీసీ వి.పద్మ, సభ్యులు కె.బాల, వి.వీరభద్రం, సీపీఐ(ఎం) శ్రేణులు వి.సురేష్, ఆరోగ్యం, మంగమ్మ ఝాన్సీ, నాగమణి, సరోజన, సాయి, గ్రామ పెద్దలు ఎం.వెంకటరెడ్డి, బ్రహ్మచారి, వీరేశం, సమీప ప్రాంతాలకు చెందిన ప్రజలు ఉన్నారు.

సంపూర్ణ సురక్ష కేంద్రం ద్వారా సేవలు

- డీఎంహెచ్‌వో డాక్టర్ మురళీధర్



నవతెలంగాణ-మహబూబాబాద్

సంపూర్ణ సురక్ష కేంద్రం ద్వారా హెచ్ఐవి సుఖ వ్యాధులకు సంబంధించిన సేవలు అన్ని ఒకేచోట ఉచితంగా లభిస్తాయని అంతేకాకుండా కన్సల్టేషన్ చికిత్స ఇతర సంబంధిత సేవలు కూడా ఉచితంగా అందుతాయని డీఎంహెచ్‌వో డాక్టర్ మురళీధర్ తెలిపారు. శనివారం మహబూబాబాద్ పట్టణంలోని పత్తిపాక రోడ్డులో గల ఐఎంఏ హాల్‌లో సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమ శాఖలోని సీడీపీఓలు, సూపర్‌వైజర్లు, బాలరక్ష భవన్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, ఉమెన్ హబ్, సఖి సెంటర్ సిబ్బందికి అడ్వకేసి సమావేశం, సెన్సిటైజేషన్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మురళీధర్ పాల్గొని మాట్లాడుతూ ఈమధ్యకాలంలో క్యాన్సర్లు ఎక్కువగా వస్తున్నాయని, ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో హెచ్ఐవి ఎయిడ్స్ కంట్రోల్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ విజయ్ కుమార్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నాగవాణి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రవణ్, సీడబ్ల్యూసీ మెంబర్ పరికి పండ్ల అశోక్, సారయ్య,సీడీపీవోలు సూపర్‌వైజర్లు, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, సఖి వన్ స్టాప్ సెంటర్ 181, ఉమెన్స్ హబ్, ఐసీటీసీ, పీపీటీసీటీ కౌన్సిలర్‌లు, ల్యాబ్ టెక్నీషియన్స్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పెంచిన ట్యాక్స్‌ను తగ్గించాలని ముట్టడి

- తహసీల్దార్‌కు పట్టణ వ్యాపారుల వినతి

నవతెలంగాణ-మరిపెడ

ప్రాపర్టీ కమర్షియల్ ట్యాక్స్ అందరికి సమానంగా వేయాలని, కాని మరిపెడ మునిసిపాలిటీలో కొంత మందికి మాత్రమే అత్యధికంగా పన్నులు వేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని మున్సిపల్ అధికారులు అలాంటి చర్యలు మానుకోవాలని తమ ట్యాక్స్ లను రివైజ్ చేయాలని మరిపెడ పట్టణంలోని పలు వ్యాపారులు కోరారు. ఈమేరకు తహసీల్దార్ సైదులుకు శనివారం వినతిపత్రం అందించారు. తొలుత మరిపెడలోని రాజీవ్ సెంటర్ బొమ్మ నుంచి ఆర్ అండ్ బీఅతిథి గృహం మీదుగా తహసీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ విషయమై అధికార, ప్రజాప్రతినిధులకు పలుమార్లు విన్నవించుకున్నాకా పట్టణంలో అశాస్త్రీయంగా ఒక్కోక్కరికి ఒక మాదిరిగా పన్ను విధిస్తున్నారని ఆరోపించారు. పన్ను తగ్గింపు విషయమై శాస్త్రీయ విధానం అమలు చేసి అన్ని వర్గాల వారిని పరిగణలోకి తీసుకొని పన్ను మదింపుపై పరిశీలన చేయాలని, పెంచిన పన్నుల వసూళ్ల ప్రక్రియ తాత్కాలికంగా నిలిపివేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉప్పల నాగేశ్వర్ రావు, బోనగిరి సురేష్, ఉప్పల వెంకటేశ్వర్లు, గర్రెపల్లి కాంతారావు, శ్రీరంగం శ్రీనివాస్, రాజమాత మధు, వంగవీటి భద్రయ్య, తల్లాడ వెంకన్న, రాకేష్, ఇంజమూరి మధు, తదితరులు పాల్గొన్నారు.

నాసిరకమైన ఎరువులు, మందులు అమ్మితే కఠిన చర్యలు..

- వ్యవసాయాధికారి వీరాసింగ్

నవతెలంగాణ-మరిపెడ

నాసిరకమైన విత్తనాలు, పురుగుల మందులు అమ్మితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, వచ్చే వానకాలం సీజన్ వరకు అన్ని ఫర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్ షాపుల యజమానులు బిల్ బుక్ లు తప్పకుండా మేయింటెన్ చేయాలని, రైతులకు బిల్ తప్పనిసరిగా ఇవ్వాలని మరిపెడ ఏవో వీరాసింగ్ అన్నారు. శనివారం మరిపెడ మండలంలోని గిరిపురం రైతు వేదికలో ఫర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్ డీలర్ల అవగాహన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎల్లప్పుడు దుకాణ దారులు అందుబాటులో ఉండాలన్నారు. ఈపాస్ తప్పనిసరిగా తీసుకోవాలని, నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పంటకు అనుగుణంగా ఫెస్టిసైడ్స్ ఇచ్చి వారికి వాటి గురించి వివరించాలన్నారు. మారుతున్న కాలానికి, భూ స్వరూపానికి అనుగుణంగా పంటలు, వాటికి వాడే ఫెస్టిసైడ్లను తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఫెర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కాలం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఉప్పల కృష్ణ మూర్తి, జనరల్ సెక్రటరీ హరిష్, కోశాధికారి సురేందర్, జాయింట్ సెక్రెటరీ ప్రసాద్, కార్యవర్గ సభ్యులు, ఫర్టిలైజర్ యజమానులు పాల్గొన్నారు.





రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు పెద్దవంగర విద్యార్థులు

నవతెలంగాణ-పెద్దవంగర:

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్‌టీఆర్‌స్టేడియంలో ఈ నెల 19న జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పెద్దవంగర జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఎంఈవో బుధారపు శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 14 సంవత్సరాల బాలికల విభాగంలో పాఠశాలకు చెందిన సాద్విక 400 మీటర్ల పరుగులో ప్రథమ స్థానం, 100 మీటర్ల పరుగులో ద్వితీయ స్థానం, కె.నందిని జావాలిన్‌త్రో పోటీలో ప్రథమ స్థానం, అంజలి 400 మీటర్ల పరుగులో తృతీయ స్థానం, జావాలిన్ త్రో పోటీలో తృతీయ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. నేడు కొల్లూరు హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో వీరు పాల్గొనున్నట్లు తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయుడు కంచెర్ల ప్రభాకర్‌లను ఎంఈవో అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా విద్యార్థులు ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులకు, పాఠశాలకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు కరుణ తదితరులు పాల్గొన్నారు.

విదేశీ విద్యకు నిధుల మంజూరీ హర్షనీయం

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరు సధాకర్

నవతెలంగాణ-తొర్రూర్



బ్రాహ్మణ విద్యార్థుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం విదేశీ విద్యా నిధులు మంజూరు చేయడం హర్షనీయమని బోప్పా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విదేశీ విద్యకు నిధులు మంజూరు చేయడాన్ని హర్షిస్తూ శనివారం డివిజన్ కేంద్రంలో బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. నిధుల మంజూరీకై రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో చర్చలు జరిపి మంజూరీకి కృషిచేసిన వింజమూరి సుధాకర్‌ను బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు శాలువాతో సత్కరించారు. అనంతరం సుధాకర్ మాట్లాడుతూ విదేశాల్లో ఉన్నత చదువులు చదవాలనుకునే ప్రతిభావంతులైన బ్రాహ్మణ విద్యార్థుల కోసం 2025-26 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్లు కేటాయించిందని, 2024-25లో రూ.50 కోట్లు కేటాయించగా రూ.40 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. ఈ పథకం ద్వారా బ్రాహ్మణ విద్యార్థులు గరిష్ఠంగా రూ.20 లక్షల వరకు బోధన రుసుం (ట్యూషన్ ఫీజు) పొందుతున్నారని తెలిపారు. పేద బ్రాహ్మణులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, ఆరోగ్య కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించాలని కోరారు. దేవాదాయ, ధర్మాదాయ భూములను పరిరక్షించాలని కోరారు. విదేశీ విద్యా నిధులు మంజూరీకి కృషిచేసిన సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజ రామయ్యార్, బీఆర్ సుశీల్ కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు ఓలేటి లక్ష్మణాచార్యులు, నాయకులు అలహరి శ్యాంసుందర్, గోవర్ధనం రాము, ఓలేటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అజయ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- మత్స్య పారిశ్రామిక శ్రామిక సహకార సంఘం సొసైటీ అధ్యక్షులు బత్యం లక్ష్మయ్య

నవతెలంగాణ-మరిపెడ



మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలో విద్యుత్ ప్రమాదంలో అకాల మరణం పొందిన బత్యం అజయ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మత్స్య పారిశ్రామిక శ్రామిక సహకార సంఘం సొసైటీ అధ్యక్షులు బత్యం లక్ష్మయ్య అన్నారు. ప్రమాదవశాత్తు మృతి చెందిన బత్యం అజయ్ కుటుంబానికి ఆయన స్నేహితులు, పూర్వ విద్యార్థులు ఆర్థికసాయాన్ని అందించి చేయూతనిచ్చారు. శనివారం ఎల్లంపేట గ్రామంలో అజయ్ కుటుంబాన్ని పూర్వ విద్యార్థులు పరామర్శించారు. ఈ సందర్భంగా మత్స్య పారిశ్రామిక శ్రామిక సహకార సంఘం సొసైటి ఆధ్వర్యంలో అజయ్ మృతికి సంతాపం తెలిపారు. ఈనెల 18న సాయంత్రం 5 గంటల ప్రాంతంలో కరెంట్ షాక్ తో మృతి చెందిన బత్తెం శ్రీను కుమారుడు అజయ్ ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ అజయ్ కుటుంబానికి మానవతావాదులు ఆ కుటుంబాన్ని ఆదుకోవడం కోసం తమ వంతు కర్తవ్యంగా ఆర్థిక సాయం అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా సొసైటీ తరపున హృదయపూర్వక కృతజ్ఞత, అభినందనలు తెలిపారు. ఆపద సమయంలో ఆర్థిక సాయం అందించి పేద కుటుంబాలను ఆదుకోవడం అనేది చాలా మంచి పరిణామని దీనివల్ల ఆ కుటుంబాలకు ధైర్యం కలుగుతుందన్నారు. ఈనేపథ్యంలో ఈసందర్భంగా 2019-2020 టెన్త్ క్లాస్ బ్యాచ్ ఎల్లంపేట వారు చత్రపతి శివాజీ యూత్, ఎల్లంపేట యువసేన యూత్ ఎల్లంపేట వారు తమ వంతు సహకారంగా ఆ కుటుంబానికి ఆర్థిక సహకారం అందించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ సంఘం యూత్ సొసైటీ సభ్యులు కుల సంఘ పెద్దలు, అజయ్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

కారు ద్విచక్రవాహనం ఢీ..

- ఒకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



మండలంలోని మాటేడు గ్రామంలో కారు ద్విచక్రవాహనం ఢీకొన్న సంఘటనలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం వరంగల్ కు చెందిన పున్నం చందర్ తన ద్విచక్ర వాహనంపై దంతాలపల్లి నుండి తొర్రూరుకు వెళుతున్న క్రమంలో సూర్యాపేట జిల్లా పాతర్లపాడుకు చెందిన కారు డ్రైవర్ ఆలకుంట్ల వెంకటేశ్వర్లు కరీంనగర్‌కు కిరాయికి పోయి తిరిగి వస్తున్న క్రమంలో పోలేపల్లి స్టేజి టర్నింగ్ వద్ద బైక్ లారీని ఓవర్ టేక్ చేసే క్రమంలో కారు ద్విచక్రవాహనాన్ని ఢీ కొనడంతో పున్నం చందర్ కాలుకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు 108కి సమాచారం అందించి చికిత్స నిమిత్తం తొర్రూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌పై నుండి పడి విద్యార్థి సాయి దుర్మరణం

నవతెలంగాణ-గార్ల:



ట్రాక్టర్‌పై వెళ్తూ ప్రమాదవశాత్తు ట్రాక్టర్ మీద నుండి కింద పడి విద్యార్థి మృతి చెందిన విషాద సంఘటన మండలంలో శనివారం చోటు చేసుకుంది. బంధువులు గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పూమ్యతండాకు చెందిన బానోత్ సాయి(14) అనే తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థి ట్రాక్టర్‌పై వెళుతూ ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ఒక్కసారిగా కుదుపుకు గురి కావడంతో ట్రాక్టర్ పై నుండి జారిపడి ట్రాక్టర్ టైర్ మీద నుండి వెళ్లి అక్కడికక్కడే మృతి చెందారు. గమనించిన స్థానికులు వైద్యం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యాధికారి డాక్టర్ హన్మంతరావు విద్యార్థి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. బాలుడు మీతి చెందడంపై కుటుంబ సభ్యులు, బంధువులు రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించాయి. ఈ ప్రమాద ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

నీటి సంరక్షణ అందరి బాధ్యత

నవతెలంగాణ-మల్హర్‌రావు(మహాముత్తారం)

నీటి సంరక్షణ అందరి బాధ్యతని మహాముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు దాసరి రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా ములుగుపల్లె ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించి, విద్యార్థులకు క్విజ్ వ్యాసరచన పోస్టర్ మేకింగ్ పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ జీవరాసుల మనుగడకు నీరు ముఖ్యమైందని, దేశంలో నీటి కొరత అధికంగా ఉందని, విద్యార్థులు తమ తల్లిదండ్రులను జాగృతం చేసి నీటి పొదుపుపై అవగాహన కలిగించాలని పేర్కొన్నారు. అనేక దేశాలు నీటి కొరతతో అల్లాడుతున్నాయని రాబోయే తరాలకు నీటిని సమృద్ధిగా అందించడానికి నేటి నుండే నీటి పొదుపు అనేది ఒక ఉద్యమంలో కొనసాగాలని పేర్కొన్నారు. అనంతరం బయాలజీ ఉపాధ్యాయులు కామిడి సతీష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ నీటి దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. 9వ తరగతి విద్యార్థి కొండ గొర్ల గణేష్ నీటి సంరక్షణపై వేసిన పోస్టర్ మేకింగ్ అందరినీ ఆకట్టుకుంది.అనతరం సతీష్ రెడ్డి పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుల చేత నీటి పొదుపు మీద ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెనుకుల యాదగిరి జి సుధాకర్‌రెడ్డి, సిఆర్‌పి బాబు ఆర్ట్ టీచర్ వెంకటేష్ పాల్గొన్నారు.





'ఉపాధి' పనులు పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ-గణపురం

మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో జరుగుతున్న రోడ్‌వర్క్ పనులను శనివారం అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి. డిఆర్‌డిఓ నరేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూలీలు కొలతల ప్రకారం పని చేసి రూ.300 వేతనం పొందాలన్నారు. కూలీలు ఎండలో పని చేయడం వల్ల వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి కూలి ఉదయం 6 గంటలకు వచ్చి 10 గంటల వరకు నాలుగు గంటల పాటు పని చేయాలన్నారు. అనంతరం కూలీలకు ఓ ఆర్ ఎస్ పాకెట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్ భాస్కర్. ఇంచార్జ్ ఏపీవో రాజు, పంచాయతీ సెక్రటరీ షఫీ, టిఏ రాజశ్రీ, ఫీల్డ్‌అసిస్టెంట్ సుజాత. కూలీలు పాల్గొన్నారు



మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-ములుగు (వెంకటాపూర్)

మండలంలోని జవహర్ నగర్ గ్రామ సీనియర్ నాయకులు పిట్ట రమేష్ తండ్రి పిట్ట శివలింగం మృతిచెందగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్ శనివారం వారి అంత్యక్రియలకు హాజరై వారి పార్థివదేహానికి పూలమాలవేసి, వారి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో గ్రామకమిటి అధ్యక్షులు-రవీందర్‌రెడ్డి, నర్సాపూర్ పిఎసిఎస్ చైర్మన్ మాడుగుల రమేష్, సీనియర్ నాయకులు బొచ్చు సమ్మయ్య, పారనందుల శంకర్, మొగిలి, కుమార్, పోషాలు, దేవల్ల కృష్ణ, యూత్ నాయకులు కృష్ణ తదితర మండల,జిల్లా నాయకులు పాల్గొన్నారు.



నార్లాపూర్‌లో చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని నార్లపూర్ గ్రామంలో శనివారం చలివేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడంతో బాటసారులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ప్రయాణికులు, బాటసారులు చలివేంద్రాన్ని ఉపయోగించుకుని దాహార్తిని తీర్చుకోవాలన్నారు. రానున్న ఎండాకాలం ప్రయాణికులు దాహార్తికి ఇబ్బంది పడకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తండాల శ్రీను, మొక్క శ్రీను, ఎనగంటి నరేష్, పురుషోత్తం నారాయణ, బిక్షపతి, వెంకన్న, సత్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టులకు అవసరమైన

భూముల కేటాయింపునకు చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన అటవీ భూముల కేటాయింపుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కాటారం, మహాదేవపూర్ మండలాల్లో ప్రాజెక్టుకు అవసరమైన అటవీ భూముల కేటాయింపు, రేగొండ మండలంలో బుద్దారం నుండి రామన్నగూడెంతండా వరకు రహదారి నిర్మాణానికి అవసరమైన భూముల కేటాయింపు విషయమై అటవీశాఖ అధికారులతో సమీక్షించారు. అటవీ, రెవెన్యూ, సర్వే, ఆర్అండ్‌బి, మెగా ప్రాజెక్టు అధికారులకు అవసరమైన భూముల కేటాయింపునకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్‌రెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి కుసుమ కుమారి, ఈ ఈ యాదగిరి, తహసీల్దార్లు, మెగా ప్రాజెక్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ

నవతెలంగాణ-మంగపేట



ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలను అందించాలని డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ విపిన్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ విపిన్‌కుమార్ కార్యనిర్వాహణాధికారి డాక్టర్ రణధీర్ సందర్శించారు.ఈ సందర్భంగా వారు ఆసుపత్రిలోని రికార్డుల నిర్వహణను పరిశీలించారు. వడదెబ్బకు గురై ఇబ్బందులు పడే ప్రజలకు సత్వర వైద్యం అందేలా వైద్యులు ఆసుపత్రి సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. ఆసుపత్రిలో ఉన్న మందుల నిల్వలను గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలని విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

టిప్పర్ ఓనర్స్ వెల్ఫేర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా మహేందర్

నవతెలంగాణ-గణపురం



గణపురం మండల టిప్పర్ ఓనర్స్ వెల్ఫేర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా కొవ్వూరి మహేందర్‌ను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని పరుశురాంపల్లి గ్రామంలోని టిప్పర్ ఓనర్స్ వెల్ఫర్స్ అసోసియేషన్ సమావేశం జరిగింది. సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొవ్వూరి మహేందర్, ఉపాధ్యక్షులు అషాడాపు నరేష్, జనరల్ సెక్రటరీగా బాలవేని రాకేష్, జాయింట్ సెక్రటరీగా శ్రీరాముల మధుకర్, కోశాధికారిగా పల్లె వెంకటేష్, ముఖ్య సలహా దారులుగా కొరె అశోక్, రవి, సభ్యులుగా ఆషాడపు రమేష్, కొరే రాజు, పిట్టల సంతోష్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ టిప్పర్ ఓనర్స్ అసోసియేషన్ కోసం నిరంతరం పని చేస్తామని, తమ కమిటీ అసోసియేషన్ కష్టసుఖాల్లో పాలు పంచుకుంటామని హామీ ఇచ్చారు.

బెట్టింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

ఎస్సై టివిఆర్ సూరి

నవతెలంగాణ-మంగపేట



ఆర్థికంగా దోపిడీ చేసి ఆత్మహత్యలకు పురిగొల్పే బెట్టింగ్ నిర్వహణకు ఎవరైనా పాల్పడితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ టీవీఆర్ సూరి హెచ్చ రించారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత కాలంలో బెట్టింగ్ యాప్స్ వలన ఆన్‌లైన్‌లో బెట్టి పెట్టి అప్పుల పాలై ప్రాణాలు పోగొట్టుకుంటున్న యువతను మనం చూస్తున్నామని, తల్లిదండ్రులు పిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వద్దని వారి వద్ద ఉన్న ఫోన్లపై నిగా పెట్టాలని తెలిపారు. పిల్లలకు అవసరానికి మించి డబ్బులు ఇవ్వకూడదని తెలిపారు. ప్రస్తుతం క్రికెట్ పై ఉన్న వ్యామోహంతో బెట్టింగ్‌కు పాల్పడితే ఆర్థికంగా దెబ్బ తింటారని వెల్లడించాడు. క్రీడలు కేవలం వినో దం కోసమే కానీ బెట్టింగ్ కోసం కాదని, సర దాగా మొదలైన బెట్టింగ్ వ్యసనంగా మారి ప్రాణాల మీదికి తీసుకువస్తుందని హెచ్చరించారు. బెట్టింగ్ ఆప్‌లు సెల్ ఫోన్‌లో కనిపిస్తే ఉపేక్షించబోమని వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

కార్గో ద్వారా తలంబ్రాలు

భూపాలపల్లి డిపో మేనేజర్ ఇందు

నవతెలంగాణ-మహదేవపూర్

భద్రాచలం శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవ తలంబ్రాలను భక్తుల ఇంటికే చేరుస్తామని, ఇందుకోసం బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించినట్లు భూపాల్‌పల్లి డిపో మేనేజర్ ఇందు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తలంబ్రాలు కావాల్సిన వారు బుకింగ్ కోసం 9154298764, 8801048382 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. స్వామివారి తలంబ్రాల కోసం రూ.151 చెల్లించాలని, స్వామివారి కళ్యాణం అనంతరం కార్గో ఏజెంట్ ద్వారా తలంబ్రాలను భక్తుల ఇంటికి పంపిస్తామని పేర్కొన్నారు.

దాడి ఘటనపై విచారణ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచర్ల తహసీల్దార్ కార్యాలయంలో ఈనెల 20న ఆర్ఐ రాజశేఖర్, జూనియర్ అసిస్టెంట్ కీర్తనపై ఓ వ్యక్తి పెట్రోల్ దాడికి యత్నించిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ శుక్రవారం ఉదయాన్నే తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని పరిశీలించారు. సిబ్బందిని విచారించి దాడికి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెట్రోల్ బాటిల్, లైటర్‌ను స్వాధీనం చేసుకున్నారు.

మహిళ రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్

నవతెలంగాణ-ములుగు

వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద ములుగు జిల్లాకి 16 బ్యాటరీస్ ప్రేయర్లు, 16 పవర్ స్ప్రేయర్లు, 8 రోటవేటర్లు,7 ట్రాక్టర్ డ్రాన్ ఇంప్రూవ్మెంట్స్, 4 ట్రాక్టర్లు, రెండు సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్స్, రెండు బ్రష్ కట్టర్స్, ఒక్క డ్రోన్, ఒక పవర్ టిల్లర్, ఒక పవర్ విడర్ కేటాయించడం జరిగిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్ శనివారం తెలిపారు.ఈ వ్యవసాయ పరికరాలను మహిళా రైతులకు మాత్రమే 50శాతం రాయితీ మీద ఇవ్వనున్నట్టు తెలిపారు. ఆసక్తి గల మహిళా రైతులు సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారిని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

జాతీయ బిసి సంఘం జిల్లా ఇంచార్జి విజయగిరి సమ్మయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు

అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని జాతీయ బీసీ సంఘం భూపాలపల్లి జిల్లా ఇంచార్జి విజయగిరి సమ్మయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం కొయ్యూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఎన్నో హామీలిచ్చి అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన హామీ ప్రకారం అమలు చేయాలన్నారు.

పత్తిపాక హెల్పింగ్ హాండ్స్ వాట్సాప్‌తో రూ.17 వేల ఆర్థికసాయం



నవతెలంగాణ-నెక్కొండ

పత్తిపాక గ్రామంలో హెల్పింగ్ హాండ్స్ వాట్సాప్ గ్రూపు ద్వారా ప్రతిపాక మాజీ సర్పంచ్ ఇదునూరి సమ్మయ్య ఆరోగ్య పరిస్థితి బాగాలేనందున అట్టి విషయాన్ని పత్తిపాక మాజీ సర్పంచ్, అడ్వకేట్ లావుడ్య సరిత తిరుమల్‌ల ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించారు. గ్రూపు ద్వారా విద్యావంతులు, మేధావులు మేము సైతం విరాళాలు అందిస్తామని సంరక్ష హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సమ్మయ్యకు హెల్పింగ్ హాండ్స్ వాట్సాప్ గ్రూప్ ద్వారా వచ్చిన రూ.17,000 ఆర్థిక సాయం అందచేశారు. ఈకార్యక్రమంలో ఉసిల్ల పాటి రాజు, ఈదునూరి రాము, నారాయణ రమేష్ పాల్గొన్నారు.

విద్యుత్ కృత్రిమ కొరత విధిస్తే సహించం..

- విద్యుత్ శాఖ సీఈ రాజు చౌహాన్
- ఎల్లంపేట సబ్ స్టేషన్ పరిధిలో మరో బ్రేకర్ ప్రారంభం



నవతెలంగాణ-మరిపెడ

నాణ్యమైన విద్యుత్ అందించాలనే సంకల్పంతో ప్రభుత్వాలు రూ.కోట్ల నిధులను వెచ్చించి విద్యుత్‌ను సరఫరా చేస్తుందని కాని సిబ్బంది కొంతమంది నిర్లక్ష్యంతో విద్యుత్తు కృత్రిమ కొరత విధించి రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని విద్యుత్ శాఖ సీఈ రాజు చౌహన్ అన్నారు. శనివారం మరిపెడ మండలం ఎల్లంపేట సబ్ స్టేషన్ పరిధిలోని ఎల్లంపేట, సోమ్లతండాకు గ్రామాలను వేరు చేస్తూ విద్యుత్ అంతరాయం తగ్గించడంతో భాగంగా రూ.8.79 లక్షలు మరో బ్రేకర్‌ను ఏర్పాటు చేయగా సీఈ రాజు చౌహాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ జిల్లా అధికారి జి.నరేష్, ఎంఆర్‌టీ సునీతాదేవి, డీఈ మధుసూదన్, ఎల్లంపేట ఏఈ బి.అజయ్, లోక్ నాథ్‌రెడ్డి, సబ్ ఇంజనీర్ రుబీనా లైన్ ఇన్స్‌పెక్టర్లు, లైన్ మెన్లు, వినియోగదారులు పాల్గొన్నారు.

వరంగల్

ఎల్‌ఆర్‌ఎస్ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

- మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్

ప్రభుత్వం కల్పించిన ప్లాట్లు లేఔట్ల క్రమబద్ధీకరణ సువర్ణ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి సూచించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఎల్‌ఆర్‌ఎస్ దర ఖాస్తుల క్రమబద్ధీకరణ పురోగతి, నాన్ కమ ర్షియల్ గా అనుమతి పొంది కమర్షియల్ గా వినియోగిస్తున్న భవనాల గుర్తింపు, నాలాల విస్తరణ, ఎన్క్రోచ్‌మెంట్ల తొలగింపు తదితరాంశా లపై పట్టణ ప్రణాళిక అధికారులతో సమీక్షించి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో బల్దియా సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఏసీపీలు శ్రీనివాస్ రెడ్డి, ఖలీల్, నస్రీన్ బానో, ఇన్‌ఛార్జ్ ఇర్షాద్, రజిత తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి 28 వరకు వేణుగోపాలస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ నగరంలోని అతి పురాతనమైన శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలను నేటి నుండి (ఆదివారం) ఈనెల 28 వరకు అత్యంత వైభవంగా జరుగుతాయని ఆలయ కమిటీ అధ్యక్షుడు ఇరుకుల్ల రమేష్ తెలిపారు. శనివారం మట్టెవాడలోని వేణుగోపాలస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆలయ ఈవో మిట్టపల్లి భాస్కర్ తో కలిసి ఆలయ అధ్యక్షుడు ఇరుకుల్ల రమేష్ బ్రహ్మోత్సవాల వివరాలు వెల్లడించారు. బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు, మంచినీటి సౌకర్యం, తదితర ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈనెల 24న యాగశాల ప్రవేశం, కూచిపూడి నృత్య ప్రదర్శన, 25న హంస వాహనంపై స్వామివారి ఎదుర్కోళ్లు, 26న మహా అన్నదాన ప్రసాద వితరణ, రుక్మిణి సత్యభామ సమేత వేణు గోపాల స్వామి కళ్యాణ మహోత్సవం, 27న మహిళ భక్త బృందంచే అమ్మవారికి సారే సమర్పణ, వరంగల్ పురవీధులలో రథోత్సవం ఊరేగింపు, 28న లక్ష్మి హయగ్రీవ ఇష్టి శ్రీచక్ర స్నానం, తదితర కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో కొత్త వెంకటకృష్ణ, విశ్వ ప్రసాద్, తోట నవీన్, బెజగం రజనీకాంత్, పాలారపు రమేష్, దివ్వెల నాగరాజు, శ్రీనివాస్, నీల రాజన్న, కిషోర్, సర్వేశ్వర్, పసునూరి శ్రీనివాస్, రమేష్, మాధవి, లక్ష్మీకాంత, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ..

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రజా ప్రభుత్వంలో ప్రజల వద్దకే సంక్షేమ ఫలాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండలం లోని పలు గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధిత కుటుంబాలకు శనివారం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడారు. మండలంలో ఇప్పటివరకు 174 మంది లబ్దిదారులకు రూ.59 లక్షల పైచిలుకు చెక్కులను లబ్ధిదారులకు అందించామని తెలిపారు. అలాగే 20 మందికి ఎల్‌వోసీ కాపీలు సుమారు రూ.30 లక్షల పైచిలుకు మా పర్వతగిరి మండలానికి అందించినందుకు ఎమ్మెల్యే నాగరాజు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో కొంకపాక గ్రామ శాఖ అధ్యక్షులు పాషా, చౌటపల్లి సొసైటీ వైస్ చైర్మన్ మధుసూదన్‌రావు, బూత్ కన్వీనర్ గంధం సంపత్, లింగయ్య, రావూరు మేథ్యాతండా గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్, రవి వాంగోతు రవి, నాయకులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ 94వ వర్ధంతి వారోత్సవాలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నర్సంపేట



ఈ నెల 23 నుంచి 30 వరకు నిర్వహించనున్న భగత్ సింగ్ 94వ వర్ధంతి వారోత్సవాలను జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలగంటి రాజేందర్ కోరారు. పట్టణంలోని సీపీఐ(ఎంఎల్) కార్యాలయంలో వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు గట్టి కృష్ణ, నాయకులు భోగి సారంగపాణి, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరు పూలక్క, గుగులోతు భద్రాజి, భీమగాని మల్లయ్య బరిగెల కుమార్, గొర్రె ప్రదీప్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పద్మ చేయూత

- 100 కేజీల బియ్యం అందజేత

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని ఏనుగల్లుకు చెందిన ఎర్రోళ్ల బుచ్చిరాం మరణించగా శనివారం జిల్లా కాంగ్రెస్ నాయకురాలు తొర్రి పద్మ యాదవ్ వారి కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం బాధిత కుటుంబానికి 50కేజీల బియ్యం అందజేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన పంతంగి ఉప్పలయ్య మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాసాని సుధాకర్, మాసాని భాస్కర్, అక్కల అనిల్, ఉడుతల సంతోష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రతీ ఒక్కరూ తమ తమ ఇండ్లల్లో ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా శనివారం రావూరు గ్రామంలో ఇంకుడు గుంతలకు ఆయన ముగ్గు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి జి.రాజు, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ పి.స్వామితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

పవన్‌కు సొసైటీ చైర్మన్ పరామర్శ..

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం లోని కల్లెడ సొసైటీ చైర్మన్ ఎం మనోజ్ కుమార్ శనివారం ఎంజీఎం ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న పవన్‌ను పరామర్శించి ఆయనకు మనో ధైర్యం కల్పించారు. అనంతరం ఆర్థిక సాయం అందించారు.

భగత్‌సింగ్ ఉద్యమస్ఫూర్తితో నేటి యువత ఉద్యమించాలి









- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతిబసు

నవతెలంగాణ-మరిపెడ

భగత్ సింగ్ స్ఫూర్తితో నేటి యువత ఉద్యమించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతిబసు అన్నారు. శనివారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక సీతారాంపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల జీవిత చరిత్ర గురించి సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ భారతదేశ గొప్ప మేధావిని కోల్పోయిందన్నారు. భారత స్వతంత్ర్య సమరయోధుల్లోనూ, విప్లవ సోషలిస్టులోనూ అగ్రసేనికి చెందిన వారిలో భగత్ సింగ్ ఒకరన్నారు. ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో భగత్ సింగ్ జీవిత చరిత్ర గురించి సెమినార్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ఉదయ్, మనోజ్, ప్రవీణ్,వైష్ణవి, సుప్రజ, నర్మదా, వంశీ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్

భగత్ సింగ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్క విద్యార్థి కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ కురవి మండల అధ్యక్షుడు కొలిపాక వీరేందర్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం కురవి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో భగత్ సింగ్ వర్ధంతి వారోత్సవాల్లో సందర్భంగా భగత్ సింగ్ జీవిత చరిత్రపై సెమినార్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భగత్ సింగ్ దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించారరన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కురవి మండల నాయకులు జక్కుల గణేష్, వీరన్న, మహేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

డోర్నకల్/ గార్ల:

స్వాతంత్ర్య సమరయోధులు, యూత్ ఐకాన్ షాహిద్ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డోర్నకల్ మండల అధ్యక్షుడు కొడవండ్ల ఉదయ్ అన్నారు. ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో భగత్ సింగ్ వారోత్సవాల్లో భాగంగా శనివారం భగత్ సింగ్ జీవిత చరిత్ర పై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో డోర్నకల్ మండల నాయకులు మహేష్, వినోద్, ప్రవీణ్, నరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

తొర్రూర్:

భగత్ సింగ్ ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఎస్ఎఫ్ఐ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భగత్ సింగ్ జీవిత చరిత్రపై జరిగిన సెమినార్‌కు పట్ల మధు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్ పోరాటం మరువలేనిదన్నారు. భగత్ సింగ్ ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పోరాడాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా నాయకులు గుండ్ల రాకేష్, జిల్లా నాయకుడు మండల అధ్యక్షులు ఆకాష్, మండల నాయకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సోమన్న కుటుంబానికి 'ఎర్రబెల్లి' పరామర్శ

నవతెలంగాణ-పెద్దవంగర:

మండల కేంద్రానికి చెందిన శ్రీరాం సోమన్న (25) ఇటీవల విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సోమన్న కుటుంబాన్ని శనివారం పరామర్శించి, ఆర్థికసాయం అందించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యకర్తల కష్టసుఖాల్లో తోడుగా ఉంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, గ్రామ పార్టీ అధ్యక్షురాలు నిమ్మల విజయశ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ శ్రీరాం రాము, మాజీ సర్పంచ్ చింతల భాస్కర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిలుక భిక్షపతి, నాయకులు స్వామి, రాజు, సతీష్, వెంకన్న, యాకయ్య తదితరులు ఉన్నారు.

మృతుల కుటుంబాలకు మార్కెట్ చైర్మన్ పరామర్శ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

తొర్రూర్ మండలంలో మార్కెట్ చైర్మన్ తిరుపతి రెడ్డి పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచ్ సంతోష్ తండ్రి మరణించిన విషయం తెలుసుకుని, ఆయన కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. కుటుంబానికి తగినంత మద్దతుగా నిలిచేందుకు తన వంతు సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ దు:ఖ సమయంలో ప్రజలతో ఉండటం సమాజ సేవకుల బాధ్యత అని తెలిపారు. ఆయన వెంట పట్టణ అధ్యక్షులు, పలువురు నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

- బాలవికాస ప్రతినిధి శైలజ

నవతెలంగాణ-పెద్దవంగర:



భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని నీటిని పొదుపుగా వాడుకోవాలని బాలవికాస స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జె.శైలజ అన్నారు. శనివారం బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన కూడలిలో మానవహారంగా ఏర్పడి, విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలంలో ఎండలకు నీటిమట్టం తగ్గిపోయి బోరు బావుల్లో నీరు లేక గ్రామాల్లోని ప్రజలు కష్టాలు ఎదుర్కొంటున్నారని, మీరు మీ కుటుంబ సభ్యులకు నీటి పొదుపు, నీటి సంరక్షణపై అవగాహన కల్పించాలని సూచించారు. నీరు ప్రతి జీవికి జీవనాధారమని, నీటి సంరక్షణ మనందరి బాధ్యత అన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పీ ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయుడు రమేష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాకయ్య బాలవికాస కో-ఆర్డినేటర్‌లు శైలజ, శోభారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి కౌండిన్య పరపతి సంఘం ఆర్థికసాయం

నవతెలంగాణ-దెస్క్

మండలంలోని లోహిత గ్రామానికి చెందిన గౌడ సంఘం సభ్యుడు బొమ్మగాని రవీందర్ గౌడ్ ఇటీవల మృతి చెందగా మండల కౌండిన్య పరపతి సంఘం నిబంధనల ప్రకారం మృతుని కుటుంబానికి రూ.పదివేల ఆర్థిక సాయం సంఘం ప్రతినిధులు శనివారం అందజేశారు. ఈకార్యక్రమంలో సంఘం ప్రతినిధులు గుళ్ళపల్లి ఉమేందర్ గౌడ్, చెరుకు యాదగిరి గౌడ్, కత్తిరమేష్‌గౌడ్, గుళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ, గణకుడు మచ్చ వెంకన్న గౌడ్, గౌడ సంఘం పెద్దలు రంజిత్ గౌడ్, రఘు గౌడ్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-దెస్క్



మండలంలోని మొంద్రాయి శ్రీరత్న పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా నటిం చిన బోధనా పద్ధతి అం దరిని ఆకట్టుకుంది. శనివారం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ట్రస్మా జిల్లా ఉపాధ్యక్షులు, శ్రీ రత్న విద్యాలయం కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ మచ్చిక వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠశాలను ఎంతో సక్రమంగా నిర్వహించారని కొనియాడారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపల్ భవ్య, దివ్యాలు ఉదయాన్నే లేచి పాఠశాలకు చేరుకొని నిజమైన కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ లాగా వ్యవహరించారని వారిని అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మచ్చిక శ్రీలత, వైస్ ప్రిన్సిపాల్ వనజ, ఉపాధ్యాయునిలు స్రవంతి, మంజుల, రమ్యశ్రీ, సునీత స్వయం పరిపాలన దినోత్సవ కరస్పాండెంట్ భవ్య, ప్రిన్సిపాల్ దివ్య, కలెక్టర్ వర్ష, డీఈవో వినూత్న, ఎంఈవో అద్విత, వైస్ ప్రిన్సిపాల్ హన్సిత శ్రీ, ఉపాధ్యాయినిలుగా 24 మంది విద్యార్థులు వీరితోపాటు పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు భూక్య పద్మ

నవతెలంగాణ-గూడూరు



నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలనే సదుద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న రాజీవ్ యువ వికాస పథకాన్ని జిల్లా నిరుద్యోగులు (సద్వినియోగం చేసుకోవాలని ఆదివాసీ కాంగ్రెస్ మానుకోట జిల్లా వైస్ చైర్మన్ భూక్య పద్మ అన్నారు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల కార్పొరేషన్ల ద్వారా రూ.ఆరు లక్షలు రుణాలు పొందవచ్చన్నారు. ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి కోసం ఆర్థిక సాయం అందుతుందన్నారు దర్ఖస్తుల స్వీకరణ మార్చి 15 నుంచి ఏప్రిల్ 5 వరకు జరుగుతుందని జిల్లాలో ఉన్న నిరుద్యోగులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-గార్ల:

మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామంలో పదవతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు,పెన్నులు, ఇతర పరీక్ష సామాగ్రిని రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు గ్రామ పెద్దల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి భయాందోళనలకు గురి కాకుండా పరీక్షలకు హాజరై ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేయడానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ కన్వీనర్ చింత కొండల్ రావు, గ్రామ పెద్దలు వి.వెంకటేశ్వర్లు, సీహెచ్.ఎల్లయ్య, ఎన్.నరసింహానాయక్, ఎం.నాగమణి, మాజీ ఎంపీటీసీ వి.పద్మ బ్రహ్మ చారి, కె.కిషన్, యూత్ నాయకులు వి.కొండయ్య, వి.శ్రీనివాస్, బి.భద్రు, కమిటీ సభ్యులు వి.సురేష్, ఎం.కోటి, వి.మహేష్, తదితరులు ఉన్నారు.

ముస్లిం సోదరులకు మల్లేష్‌యాదవ్ ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-గూడూరు



మండల కేంద్రంలోని ముస్లిం సోదరులకు శనివారం మసీదులో బిజెపి మాజీ మండల అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ. సొసైటీ డైరెక్టర్ గుండెబోయిన మల్లేష్ యాదవ్ ఇఫ్తార్ విందు ఇచ్చారు మల్లేష్ యాదవ్ తన సొంత ఖర్చులతో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు భోజనం ఏర్పాటు చేసి ముస్లిం-హిందూ బాయిబాయి అని అనిపించుకున్నారు. ఈఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా మాజీ జడ్పీటీసీ మహమ్మద్ ఖాసీం హాజరయ్యారు. అనంతరం గూడూరు మండలంలోని ముస్లింలు సుమారుగా120 మంది ఇఫ్తార్ విందులో పాల్గొని ప్రార్థనలు చేసి రంజాన్ నెల ఉపవాసాలతో ఉన్న ముస్లిం సోదరులకు హిందూ ముస్లిం తేడా లేకుండా ఇఫ్తార్ విందు భోజనం ఏర్పాటు చేసినందుకు ముస్లిం సోదరులందరు గుండెబోయిన మల్లేష్ యాదవ్‌కు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలి వద్ద చలివేంద్రాన్ని ఎంపీడీవో ఇ.వీరస్వామి శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీడీవో వీరస్వామి మాట్లాడుతూ వేసవిలో దాహాన్ని తీర్చేందుకు గ్రామపంచాయతీ చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయాన్ని గ్రామపంచాయతీ వారిని అభినందించారు. ఈకార్యక్రమంలో గూడూరు పంచాయతీ సెక్రెటరీ అశోక్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

మంచినీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాములు



నవతెలంగాణ-తొర్రూర్

నీటిని సంరక్షించే బాధ్యత మన అందరిపై ఉందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.రాములు అన్నారు. నెహ్రూ యువ కేంద్రం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా శనివారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నీరు సకల జీవులకు జీవనాధారమన్నారు. నీటి సంరక్షణపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ అధ్యాపకులు శాంతి కుమార్, నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ లూనార్ అఖిల్ నాయక్, అధ్యాపకులు సుజాత, రవీందర్‌రెడ్డి, సునీల్, శ్రీనివాస్, వాల్యా నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

భూగర్భ జలాలపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-మహబూబాబాద్

భూగర్భజల శాఖ ఆధ్వర్యంలో శనివారం కురవి మండల కేంద్రం లోని రైతు వేదికలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి హాజరై మాట్లాడుతూ నీటి వృధాను అరికట్టాలని, ఇంకుడు గుంతల నిర్మాణం విరివిగా చేపట్టాలని, తద్వారా భూగర్భ జలాల సంరక్షణకు వీలవుతుందని తెలిపారు. భవిష్యత్ తరాల కోసం భూగర్భ జలాల సంరక్షణ పై దృష్టి సారించాలని తెలిపారు. జిల్లా భూగర్భజలశాఖ అధికారి వేముల సురేష్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా వ్యవసాయ రంగం భూగర్భ జలాలపై ఆధారపడి ఉందని, ఈ పరిస్థితుల్లో భూగర్భ జలాలు పెంపొందించేందుకు రైతులు పొలాల్లో వర్షపు నీరును ఒడిసి పట్టడానికి, నీటి కుంటల నిర్మాణాలను చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించి, వారికి బహుమతులను, అతిథుల ద్వారా అందజేశారు. జిల్లాలో భూగర్భ జలాలను ఉత్తమంగా నిర్వహిస్తున్నటువంటి భూగర్భజలాల వినియోగ రుసుంను విధిగా చెల్లిస్తున్నటువంటి విద్యా హెర్బ్, కంపెనీకి పరిశ్రమల విభాగంలో మైనింగ్ విభాగం గాయత్రి గ్రైనేట్స్, వ్యవసాయ శాఖ విభాగంలో భూక్య రవికుమార్, హార్టికల్చర్ విభాగం భాస్కర్‌లను సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి సునీల్‌రెడ్డి, మండల పరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ వీరబాబు, సహాయ భూగర్భజల అధికారులు శ్రీనివాస్, స్నేహ, చేతన్, సహాయ వ్యవసాయ అధికారి మురళి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

జలమే జీవనాధారం

సామాజికవేత్త డాక్టర్ పరికి పండ్లఅశోక్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రకృతి ఇచ్చిన వరాలైన నేల, గాలి, నీరును పొదుపుగా వాడినప్పుడే పర్యావరణం అదుపులో ఉంటుందని, భూగర్భ జలాలను తవ్వితోడినంత నీటిని మళ్లీ భూమి పొరల్లోకి చేర్చగల పరిజ్ఞానాన్ని సాధించినప్పుడే మనిషి ప్రకృతిని కాపాడిన వాడు అవుతాడని, ముంచుకొస్తున్న నీటి సమస్య గురించి ప్రతి ఒక్కరూ చర్చించుకోవాలని ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ కోరారు. శనివారం జిల్లా కేంద్రం లోని అడ్వకేట్స్ కాలనీలో ప్రపంచ జల దినోత్సవంను పురస్కరించుకొని ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డాక్టర్ అశోక్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా నీటి కాలుష్యాన్ని అరికడుతూ పొదుపును పాటించాలని కోరారు. అనంతరం పాల్గొన్న వారిచే నీటి పొదుపుని పాటిస్తామని జల ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ సుంకరనేని నాగవాణి, కౌన్సిలర్ డాక్టర్ రమేష్, సూపర్‌వైజర్ ఉషారాణి, ఉమా, సరోజ, సుగుణ, సంధ్య, జ్యోతి, శుభ, పద్మావతి, మనీషాలతో పాటు ఆరోగ్యం మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, సహజ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

నవతెలంగాణ-తొర్రూర్

అఖిల భారత విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర సమితి నుండి ఎట్లాంటి కార్యక్రమం పిలుపులేకున్నా మహబూబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సభ్యులు సమితి సభ్యులు బంధు మహేందర్‌ను శనివారం తెల్లవారుజామున ఇళ్లల్లో చొరబడి అరెస్టు చేయడం అప్రజస్వామికం. ఈఅరెస్టును ఏఐఎస్ఎఫ్ మహబూబాబాద్ జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తున్నదని బంధు మహేందర్ అన్నారు.

నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలి

- షీ టీమ్ ఎస్సై సునంధ

నవతెలంగాణ-మహబూబాబాద్



నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని మహబూబాబాద్ షీ టీం ఎస్సై సునంద అన్నారు. మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానుసారంగా గవర్నమెంట్ మహిళల ఫార్మసీ కళాశాల, మహబూబాబాద్ నందు షీ టీం, భరోసా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో భరోసా సెంట్రల్ కో-ఆర్డినేటర్ జోష్న, భరోసా సపోర్ట్ పర్సన్ జయశ్రీ, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఉమెన్ కానిస్టేబుల్ సుప్రజ షీ టీం సిబ్బంది అరుణ, పార్వతి, రమేష్‌లు పాల్గొన్నారు.

వేసవిలో విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-మరిపెడ

వేసవిలో విద్యార్థులు ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు తగు జాగ్రత్తలు పాటించాలని, విద్యతో పాటు శారీరక వికాసంతోనే పూర్తి స్థాయిలో అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చని కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని సీతారాంపురం జడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో పది విద్యార్థులకు పరీక్ష అనంతరం మజ్జిక ప్యాకెట్లు మరిపెడ తహసీల్దార్ డి.సైదులు, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజొద్దీన్‌లతో కలిసి అందించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోర గంగయ్య, షేక్ అఫ్జల్, మమ్మద్ అఫ్సర్, దేవరశెట్టి లక్ష్మీనారాయణ, రవికాంత్, రవి, ప్రమోద్, సర్వర్, షేక్ యాకుబ్ పాషా తదితరులు ఉన్నారు.